TJ99 NEWS
అనుక్షణం జనం కోసం

WWW.TELUGUJYOTHIDAILY.IN
www.epaperteluguj yothidaily.in

PRGI NO TGTEL/25/A2223

తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న తెలుగు జ్యోతి న్యూస్ తెలుగు నపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. కలిగినవారు సంప్రంచగలరు

సెల్ : 97009 59506

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 02 | సంచిక: 122 | ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ | శనివారం 12 సెప్టెంబర్ 2026 | పేజీలు : 6 | వెల : 4-00

PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA,SRIKAKULAM

స్టార్టప్‌ల కోసం భారత్‌లో ప్రపంచస్థాయి ఎకోసిస్టమ్

- బ్రిక్స్ దేశాలు దీన్ని వాడుకోవచ్చు: మోదీ
- ప్రపంచవ్యాప్తంగా వాణిజ్యపర ఆంక్షలు పెరుగుతుంటే, భారత్ ఆర్థిక బంధాల్ని బలోపేతం చేస్తుందన్న మోదీ
- వ్యాపార భాగస్వామ్యాలే వెన్నెముక అని ప్రస్తావించిన పుతిన్
- ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో ఉందన్న ఇరాన్ అధ్యక్షుడు
- ప్రపంచ జీడీపీతో పోలిస్తే బ్రిక్స్ దేశాల ఆర్థిక వృద్ధి రెట్టింపు వేగంతో దూసుకెళ్తోంది

కులగణన తప్పనిసరి

- బీసీల జనాభా లెక్కలు తేల్చాలి..
- కులగణన చేపట్టాలి
- బీసీ రిజర్వేషన్లు దానం కాదు.. హక్కు: మంత్రి వాకిటి శ్రీహరి
- కేంద్ర జనగణనలో బీసీల కులగణన తప్పనిసరిగా చేపట్టాలని డిమాండ్

హైదరాబాద్

దేశవ్యాప్తంగా బీసీల జనాభా ఎంత ఉందో కచ్చితంగా తేల్చడంతోపాటు.. వారి సామాజిక, విద్యా, ఆర్థిక పరిస్థితులపై స్పష్టమైన గణాంకాలు సేకరించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టే జనగణనలో బీసీల కులగణనను తప్పనిసరిగా చేపట్టాలని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి డిమాండ్ చేశారు. శుక్రవారం అసెంబ్లీలో కులగణనపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. బీసీలకు రిజర్వేషన్లు ఎవరో ఇచ్చిన దానం కాదని, సామాజిక న్యాయం కోసం దశాబ్దాలుగా సాగిన పోరాటం ఫలితంగా లభించిన హక్కు అని స్పష్టం చేశారు. బీసీలకు న్యాయం చేయాలంటే ముందుగా వారి జనాభా ఎంత ఉందో - మిగతా 7లో

విద్యతోనే సామాజిక మార్పు సాధ్యం

- బడ్జెట్‌లో విద్యకు 15 శాతం కేటాయించాలనేదే నా లక్ష్యం
- విద్యారంగంలో ఉత్తమ విధానాలు తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తున్నా
- ఏడాదిలో విద్యకు రూ.27,663 కోట్లు కేటాయించాం
- పాలిటెక్నిక్‌ల ప్రైవేటీకరణ ప్రశ్నే లేదు
- మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా తెలంగాణ విద్యా వ్యవస్థను పూర్తిగా మార్చుతున్నాం
- శాసనసభ సమావేశాల్లో భాగంగా విద్యాశాఖపై జరిగిన చర్చలో సీఎం

హైదరాబాద్

విద్యే జీవితాలను మార్చే శక్తి అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. చదువుకు దూరమైతే ఎంత ఆస్తి ఉన్నా సామాజికంగా వెనుకబడే పరిస్థితి ఉంటుందని చెప్పారు. 2024లో నిర్వహించిన సీపెక్ సర్వేలోనూ ఇదే విషయం వెల్లడైందన్నారు. అక్షరం ఒక్కటే మనిషి జీవితాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్తుందని స్పష్టం చేశారు. మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా తెలంగాణ విద్యా వ్యవస్థను పూర్తిగా మార్చుతున్నామని అసెంబ్లీలో తెలిపారు. బడ్జెట్‌లో విద్యకు 15 శాతం నిధులు కేటాయించాలనేదే తన లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. అందరూ జెన్?జీ గురించి అలోచిస్తుంటే తాను జెన్ ఆల్ఫా, జెన్ బీటా గురించి కూడా ఆలోచిస్తున్నానన్నారు. దేశం భవిష్యత్ తరగతి గదుల్లో ఉందని సంపూర్ణంగా విశ్వసించానని తెలిపారు. ప్రపంచంలోనే ఉత్తమ విద్యా విధానాలను రాష్ట్రానికి తీసుకొస్తున్నామని పేర్కొన్నారు. కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. శాసనసభ సమావేశాల్లో భాగంగా విద్యాశాఖపై జరిగిన చర్చలో సీఎం సుదీర్ఘంగా మాట్లాడారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో విద్యకు రూ.18,955 కోట్లు కేటాయిస్తే - మిగతా 7లో

BRICS 2026

బ్రిక్స్ సదస్సు సర్వం సిద్ధం

- ఏఐ నుంచి వాణిజ్యం వరకు వీటిపైనే ఫుల్ ఫోకస్!
- శని, ఆదివారాల్లో జరిగే 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశాలకు సర్వం సిద్ధం
- ఈ మెగా సదస్సుకు హాజరుకానున్న ప్రపంచంలోని పలుదేశాల అగ్రనేతలు
- ముఖ్యంగా చైనా అధినేత జిన్‌పింగ్ ఏడేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత భారత్‌కు రానుండటం ఆసక్తి

'భారత్- రష్యా బంధానికి పునాది వేసింది నెహ్రూనే'

- కాంగ్రెస్ తీవ్ర వ్యాఖ్యలు- బీజేపీ కౌంటర్!
- రష్యాతో మైత్రి క్రెడిట్‌కు సంబంధించి కాంగ్రెస్, బీజేపీ మధ్య మాటల యుద్ధం
- రష్యాతో బలమైన సంబంధాలకు నెహ్రూనే కారణమంటున్న కాంగ్రెస్
- దేశాన్ని కాంగ్రెస్ ముంచితే మోదీ నిర్మించారని బీజేపీ కౌంటర్!

పురపాలక పాలనలో ట్రాన్స్‌జెండర్లు

- అసెంబ్లీలో కీలక బిల్లుకు ఆమోదం
- మున్సిపల్ కార్పొరేషన్లలో ట్రాన్స్‌జెండర్లకు కో-ఆప్షన్ సభ్యులుగా అవకాశం
- తెలంగాణ మున్సిపాలిటీల చట్ట సవరణ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం
- హైదరాబాద్ వెలుపల 9 కార్పొరేషన్లలో ఒక్కో ట్రాన్స్‌జెండర్‌కు ప్రాతినిధ్యం
- ప్రజా జీవితంలో భాగస్వామ్యం కల్పించడమే లక్ష్యమన్న ప్రభుత్వం
- బిల్లుకు మద్దతు తెలిపిన బీజేపీ, సీపీఐ సభ్యులు

హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం మరో చరిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లలో ట్రాన్స్‌జెండర్లకు కో-ఆప్షన్ సభ్యులుగా ప్రాతినిధ్యం కల్పించే బిల్లుకు శాసనసభ శుక్రవారం ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంతో పురపాలక పరిపాలనలో, విధాన నిర్ణయాల్లో ట్రాన్స్‌జెండర్ల భాగస్వామ్యానికి మార్గం సుగమమైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తరఫున రాష్ట్ర శాసనసభా వ్యవహారాల మంత్రి డి. శ్రీధర్ బాబు 'తెలంగాణ మున్సిపాలిటీల (నాలుగో సవరణ) బిల్లు, 2026'ను సభలో ప్రవేశపెట్టారు. 2019 నాటి తెలంగాణ మున్సిపాలిటీల చట్టానికి ఈ బిల్లు సవరణలు ప్రతిపాదిస్తుంది. దీని ప్రకారం, హైదరాబాద్ కోర్ అర్బన్ - మిగతా 7లో

గ్రీన్ ఎనర్జీని బలోపేతం చేయడమే లక్ష్యం

- రైతుల మోటార్లకు ఎట్టి పరిస్థితుల్లో మీటర్లు పెట్టబోము
- ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- కేంద్రం తెచ్చిన ఆర్‌డీఎస్ఎస్ పథకంలో ఎక్కడా రైతుల వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టాలనే నిబంధన లేదు
- ఎంపిక చేసిన గ్రామాల్లో మైక్రో గ్రిడ్ల నిర్మాణం
- థర్మల్‌తో పాటు సోలార్ విద్యుత్ ఉత్పత్తి పెంచుకుంటూ వెళ్లాల్సిన అవసరముంది

హైదరాబాద్

రైతుల మోటర్లకు ఎట్టి పరిస్థితుల్లో మీటర్లు పెట్టబోమని, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టంచేశారు. శాసనమండలిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. రాష్ట్రంలో విద్యుత్ సరఫరా వ్యవస్థను అప్‌గ్రేడ్ చేయడానికే కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఆర్‌డీఎస్ఎస్ పథకాన్ని వినియోగించుకుంటామన్నారు. అందులో ఎక్కడా వ్యవసాయ మోటర్లకు మీటర్లకు పెట్టాలనే నిబంధన లేదని భట్టి విక్రమార్క తెలిపారు. అలాంటి భయాందోళన సృష్టించవద్దని ఆయన సూచించారు. థర్మల్‌తో పాటు సోలార్ విద్యుత్ ఉత్పత్తి పెంచుకుంటూ వెళ్లాల్సిన అవసరముందని భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలోని 29 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్ అందించడానికి ప్రభుత్వం ఏటా రూ.14,000 కోట్లు, 53 లక్షల గృహ వినియోగదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కోసం 5,000 కోట్లు చెల్లిస్తోందని భట్టి విక్రమార్క తెలిపారు. ఈ విధంగా కేవలం సబ్సిడీల రూపంలోనే ఏటా దాదాపు రూ.19,000 కోట్లు ఖర్చవుతోందని ఆయన వివరించారు. ఈ నిధులను సోలరైజేషన్ వైపు మళ్లిస్తే ఖజానాపై భారం తగ్గడంతో పాటు రైతులు స్వయంసమృద్ధి సాధిస్తారన్నారు. పగటిపూట లభించే సోలార్ విద్యుత్ రాత్రివేళ అందుబాటులో ఉండనందున, ఎంపిక చేసిన గ్రామాల్లో బ్యాటరీ స్టోరేజ్ సిస్టమ్స్‌తో మైక్రో గ్రిడ్లను నిర్మిస్తున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు. సోలార్ విద్యుత్‌తో పాటు బ్యాటరీ స్టోరేజ్ ద్వారా గ్రామాలకు విద్యుత్ ఇచ్చే 'మైక్రో గ్రిడ్' ప్రాజెక్టులను ప్రయోగాత్మకంగా(పైలట్) చేపట్టామని- మిగతా 7లో

ఢిల్లీ నుంచి అగ్రదేశాలకు పుతిన్ సవాల్

- 'బ్రిక్స్' బలమెంతో చెప్పిన రష్యా అధ్యక్షుడు!
- ప్రపంచ జీడీపీలో బ్రిక్స్ వాటా 40 శాతానికి పైగా ఉందన్న పుతిన్

యువత నిజాయతీగా కష్టపడుతున్నప్పటికీ, ఈ వ్యవస్థ వారిని నిరాశపరుస్తోంది

- విద్యా వ్యవస్థలో జరుగుతున్న పేపర్‌లీక్, అధిక ఫీజుల గురించి ఎక్స్ వేదికగా రాహుల్ విమర్శలు
- వ్యవస్థను మార్చాలంటే ప్రతి విద్యార్థి స్వరాన్ని వినడం అత్యవసరమన్న ప్రతిపక్షనేత

బి ఆర్ ఎస్ అరాచకానికి ప్రజలే బుద్ధి చెబుతారు.

దళితులను అవమానిస్తే భారీ మూల్యం తప్పదు.
దళిత ముఖ్యమంత్రి చేస్తానని అవమానం
చేసి మాట తప్పింది నిజం కాదా ?
ప్రతి దళిత కుటుంబానికి రెండెకరాల భూమి
ఇస్తానని ఎంతమంది దళిత కుటుంబాలకు ఇచ్చావు?
తెలంగాణలో ప్రతి కుటుంబానికి దళిత బంధు
ఇస్తామన్నారు ఎందుకు ఇవ్వలేరు ?
దళితుల పట్ల ,మహిళల పట్ల, ప్రేమ వలసక
బోస్తూ మొసలి కన్నీరు కారుస్తున్న బి ఆర్ ఎస్ నాయకులు.
మహిళలకు సముచిత స్థానం కల్పిస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం...
మీ ప్రభుత్వంలో మంత్రివర్గంలో మహిళలకు
మంత్రి పదవులు ఇవ్వలేదు, ప్రతిపక్షాలు కొట్లాడితే ఇచ్చింది నిజం కాదా?
దళితులను, మహిళలను మోసం చేసింది బి ఆర్ ఎస్ పార్టీ కాదా?
బి ఆర్ ఎస్ అరాచకం పై సంగారెడ్డిలో కాంగ్రెస్ శ్రేణుల నిరసన ధర్నా.
కార్యక్రమంలో పాల్గొన్న డిసిసి అధ్యక్షురాలు తూర్పు నిర్మలా జగ్గారెడ్డి.

తెలుగు జ్యోతి దినపత్రిక సెప్టెంబర్ 11 సంగారెడ్డి జిల్లా స్టాఫ్ రిపోర్టర్.

సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి న్యూస్, అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వ్యవహరించిన అతీరును నిరసిస్తూ సంగారెడ్డి డిసిసి అధ్యక్షురాలు తూర్పు నిర్మలా జగ్గారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు సంగారెడ్డి పట్టణంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. రామ్ నగర్ లోని తూర్పు జగ్గారెడ్డి నివాసం నుంచి పాత బస్టాండ్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తా వరకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు.

అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నిర్మల జగ్గారెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా శ్రీమతి తూర్పు నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ.. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అరాచకం, గుండాయిజానికి పాల్పడ్డారని ఆరోపించారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై మాట్లాడాల్సిన ప్రజా ప్రతినిధులు అందుకు భిన్నంగా వ్యవహరించడం దారుణం అన్నారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత ఇలాంటి సంఘటనలు ఎక్కడ జరగలేదని విమర్శించారు. బి ఆర్ ఎస్ నేతలు తమకు తామే నెట్టుకొని, పోలీసులపై దాడి చేసి, తిరిగి తామే బాధితులమన్నట్లుగా వివరించడం సిగ్గుచేటని అన్నారు. దళిత వర్గాన్ని అవమానపరిచేలా బిఆర్ఎస్ నేతలు చేసిన వ్యాఖ్యలు, చర్యలను రాష్ట్ర ప్రజలంతా గమనించాలని పేర్కొన్నారు. దళితులు నడిచిన నేలను పసుపు నీళ్లతో శుద్ధి చేయడం బిఆర్ఎస్ పార్టీ సంస్కారానికి, అనాగరిక చర్యలకు నిదర్శనం అనీ నిర్మలా జగ్గారెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్న తీరును జీర్ణించుకోలేకనే బిఆర్ఎస్ నేతలు అరాచకాలకు పాల్పడు తున్నారని ఆరోపించారు. దళితులను అవమానించే విధంగా వ్యవహరిస్తున్న బిఆర్ఎస్ పార్టీ ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొక తప్పదని, ఎందుకు భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని నిర్మలా జగ్గారెడ్డి హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్, మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్, సి డి సి చైర్మన్ రామ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జార్జ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కిరణ్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు కూన సంతోష్, శ్రీకాంత్, రామ్ చందర్ నాయక్, శ్రీకాంత్ రెడ్డి, సందీప్ రెడ్డి, భూమేష్, తదితరులు పాల్గొన్నారు.

జగన్ గురూజీ ఆధ్వర్యంలో 1990 నుండి నేటి వరకు ఆధ్యాత్మిక, ఆరోగ్య సేవలు

లోధా రోడ్ లో 150 మందికి పైగా
మహిళలతో ఘనంగా వరలక్ష్మీ వ్రతం
పాల్గొన్న కూకట్‌పల్లి సీనియర్ నాయకులు గొట్టుముక్కల దేశాల్, యువ నాయకులు గాదె శివ

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 11 (తెలుగు జ్యోతి) :

అన్నపూర్ణాదేవి అమ్మవారి ఉపాసకులు, యోగ విజ్ఞాన కేంద్రం వ్యవస్థాపకులు జగన్ గురూజీ ఆధ్వర్యంలో శ్రావణ మాసం చివరి శుక్రవారం సందర్భంగా లోధా రోడ్‌లోని గురుస్థానంలో ఘనంగా వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 150 మందికి పైగా మహిళలు భక్తిశ్రద్ధలతో పాల్గొని ప్రత్యేక కుంకుమార్చన నిర్వహించారు.

1990 నుంచి ఆధ్యాత్మిక, ఆరోగ్య సేవలు

కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు రోడ్ నంబర్--1లో 1990 సంవత్సరం నుంచి యోగ విజ్ఞాన కేంద్రం ద్వారా జగన్ గురూజీ ఆధ్యాత్మిక, ఆరోగ్య సేవలను అందిస్తున్నారు. ప్రస్తుతం లోధా రోడ్‌లోని గురుస్థానంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు.

మహదేవపురంలో అన్నపూర్ణాదేవి ఆలయ ప్రతిష్ఠ

జగన్ గురూజీ సంకల్పంతో సుమారు పదేళ్ల క్రితం మహదేవపురంలో అన్నపూర్ణాదేవి ఆలయాన్ని నిర్మించి ప్రతిష్ఠించారు. ఆలయంలోని ఉత్సవ మూర్తి ప్రస్తుతం గురుస్థానంలో ఉండగా, అమ్మవారి అనుగ్రహం లోధా రోడ్ పరిసర ప్రాంతాల భక్తులకు కూడా సంపూర్ణంగా లభించాలనే సంకల్పంతో వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించారు.

150 మందికి పైగా మహిళలతో ఘనంగా కుంకుమార్చన

తొలుత 108 మంది సుమంగళులతో వరలక్ష్మీ వ్రతం నిర్వహించాలని సంకల్పించగా, భక్తుల విశేష స్పందనతో 150 మందికి పైగా మహిళలు పాల్గొన్నారు. శ్రీ వరలక్ష్మీ అమ్మవారికి బంగారు పుష్పాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, మహిళలు భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన చేశారు. జగన్ గురూజీ అందించిన పసుపు, కుంకుమతో పాటు అమ్మవారికి సమర్పించిన వస్త్రాలను భక్తులు స్వీకరించారు. అనంతరం మహిళలకు చీరలను అందజేశారు. అలాగే జీహెచ్ఎంసీ కార్మికులకు కూడా వస్త్రాలను దానం చేశారు. కార్యక్రమం అనంతరం అన్నపూర్ణాదేవి ప్రసాదంగా అన్నదానం నిర్వహించారు.



జగన్ గురూజీ ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమంలో దేశాల్ మిత్రమండలి వ్యవస్థాపకులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల దేశాల్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గాదె శివ పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. అసోసియేషన్ సభ్యులు, భక్తులు, శిష్యులు, ప్రసాద్, శ్రీధర్ రెడ్డి, దేశాల్ మిత్రమండలి సభ్యులు, మానవసేవే మాధవసేవ వ్యవస్థాపకులు లక్ష్మీనారాయణ, వాసిరెడ్డి సుధీర్, రంగమోహన్, సత్యా, వరుణ్, రవి, సూరి బాబు, ప్రెసిడెంట్స్ సంధ్య రాణి, కల్పన, రజని, జయ, రాజేశ్వరి, అపర్ణ, అరుణ, విజయ, మహిళలు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న జగన్ గురూజీ సేవలు అభినందనీయం: గాదె శివ

ఈ సందర్భంగా కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గాదె శివ మాట్లాడుతూ, జగన్ గురూజీ ఆధ్వర్యంలో శ్రీ వరలక్ష్మీ అమ్మవారికి బంగారు పుష్పాలతో నిర్వహించిన వరలక్ష్మీ వ్రతంలో 150 మందికి పైగా మహిళలు భక్తిశ్రద్ధలతో పాల్గొనడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. మహిళలు భక్తిపూర్వకంగా కుంకుమార్చనలో పాల్గొనడంతో పాటు, వారికి చీరలు, జీహెచ్ఎంసీ కార్మికులకు వస్త్రాలను దానం చేయడం అభినందనీయమన్నారు. అక్కాచెల్లెళ్లతో కలిసి ఇలాంటి పవిత్రమైన ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొనడం తనకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఆధ్యాత్మికతతో పాటు సేవా కార్యక్రమాలు కొనసాగిం చడం అభినందనీయం ఆధ్యాత్మికతతో పాటు సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూ, ఇతరులను కూడా ఇలాంటి కార్యక్రమాల వైపు ప్రోత్సహిస్తున్న జగన్ గురూజీ వంటి ఆధ్యాత్మిక సేవాభావం కలిగిన వ్యక్తులు కూకట్‌పల్లి నియోజకవర్గంలో, ముఖ్యంగా కేపీహెచ్‌బీ ప్రాంతంలో ఉండటం మన అదృష్టమని గాదె శివ అన్నారు.అన్నపూర్ణాదేవి కృపతో ప్రతి కుటుంబానికి ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సుఖసంతోషాలు కలగాలని, కూకట్‌పల్లి ప్రాంతం సుభిక్షంగా ఉండాలని జగన్ గురూజీ ఆకాంక్షించారు.

కీర్తి ముదిరాజ్‌కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు

తెలంగాణ భవన్‌లో శాలువాతో సన్మానించిన మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి, సెప్టెంబర్ 11 (తెలుగు జ్యోతి) :

కూకట్‌పల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ మహిళా విభాగం జనరల్ సెక్రటరీ కీర్తి ముదిరాజ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఆమె జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం తెలంగాణ భవన్‌లో ప్రత్యేకంగా అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, కూకట్‌పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు కీర్తి ముదిరాజ్‌ను శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆమె ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కీర్తి ముదిరాజ్‌కు పార్టీ నాయకులు, మహిళా కార్యకర్తలు, అభిమానులు శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ మహిళలను సంఘటితం చేయడంలో కీర్తి ముదిరాజ్ చేస్తున్న కృషిని నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో జవహర్‌నగర్ కాలనీ అధ్యక్షులు రాము ముదిరాజ్, కాలనీ వాసులు, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొని కీర్తి ముదిరాజ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

మాచేపల్లి మాజీ సర్పంచ్, కె రాముల్ నాయక్ అంతక్రియలో పాల్గొన్న చింతా సాయినాథ్.

తెలుగు జ్యోతి దినపత్రిక సెప్టెంబర్ 11 కొండాపూర్ మండల ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా, కొండాపూర్ మండలం న్యూస్. కొండాపూర్ మండలం మాచేపల్లి తండా మాజీ సర్పంచ్ కె రాములు నాయక్ అనారోగ్య సమస్య వల్ల మరణించినారు. వారి స్వగ్రామమైన మాచపల్లి తండాలో ఈరోజు అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఈరోజు చింతా సాయినాథ్ బి ఆర్ ఎస్ యువ నాయకులు హాజరై ,కె రాములు నాయక్ పార్టీ వ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారితోపాటు కొండాపూర్ మండలం బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఎం విటల్, మండల ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల గోవర్ధన్ రెడ్డి, వినోద్ నాయక్ రాథోడ్ మాచేపల్లి సర్పంచ్, సర్పంచ్ ల సంఘం జేఏసీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, అర్జున్ నాయక్ సర్పంచ్, ఎండి రుక్మద్దీన్ మాజీ సర్పంచ్, రామచందర్ సర్పంచ్, ఎండి షఫీ మాజీ సర్పంచ్, ప్రకాష్ మాజీ ఎంపీటీసీ సభ్యులు, వార్డ్ మెంబర్స్, మాచేపల్లి ప్రజలు, తదితరులు పాల్గొని రాములు నాయక్ పార్టీవ దేహానికి నివాళులర్పించారు. చింతా సాయినాథ్ బి ఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ ,కే రాములు నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి భగవంతుడు మనోధైర్యాన్ని, గుండె నిబ్బరాన్ని, ఇవ్వాలని భగవంతుని కోరినారు. కే రాములు నాయక్ మరణం , మాచపల్లి ప్రజలకు,బి ఆర్ ఎస్ పార్టీకి తీవ్ర లోటని కొనియాడారు. వారి కుటుంబానికి స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్, బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు

కొండాపూర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పట్లోళ్ల మల్లారెడ్డి.

తెలుగు జ్యోతి దినపత్రిక సెప్టెంబర్ 11 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.



సంగారెడ్డి జిల్లా ,కొండాపూర్ మండలం న్యూస్. కొండాపూర్ మండలానికి చెందిన ముని దేవునిపల్లి గ్రామానికి చెందిన పట్లోళ్ల మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గతంలో మునిదేవుని పల్లి సర్పంచ్ గా పనిచేసిన అనుభవం కలదు. కొండాపూర్ మండలంలో అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులతో, కార్యకర్తలతో మంచి సంబంధాలు ఉన్నాయి. కాంగ్రెస్ సీనియర్ నాయకులు. రాజకీయ అనుభవం కలిగిన పట్లోళ్ల మల్లారెడ్డిని కొండాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా డిసిసి అధ్యక్షురాలు తూర్పు నిర్మల జయప్రకాశ్ రెడ్డి ప్రకటించారు. కొండాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టాన వర్గం, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నన్ను కొండాపూర్ మండలం పార్టీ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్ను కున్నందుకు ప్రతి ఒక్క నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు.

22ఏలో చేర్చిన భూములను విడిపించాలి

కేపీహెచ్‌బీ, వసంత్‌నగర్--సర్దార్ పటేల్‌నగర్ కాలనీ అసోసియేషన్ల డిమాండ్

సమస్య పరిష్కారం అయ్యే వరకు పోరాటం ఆగదు... ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి, సెప్టెంబర్ 11 (తెలుగు జ్యోతి) :

కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని కేపీహెచ్‌బీ డివిజన్ వసంత్‌నగర్, సర్దార్ పటేల్‌నగర్ తదితర కాలనీలకు చెందిన అసోసియేషన్ సభ్యులు తమ భూములను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. తమ ఆస్తులను 22ఏ నుంచి తొలగించి, భూములను ప్రభుత్వం విడిపించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం తెలంగాణ భవన్‌లో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావులను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కాలనీ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ.. ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా కష్టపడి సంపాదించిన డబ్బుతో కొనుగోలు చేసుకున్న భూములను 22ఏ జాబితాలో చేర్చడంతో తమ ఆస్తులపై హక్కులు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజల ఆస్తులకు కూడా భద్రత లేకుండా పోయిందని, ప్రజల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని వారు ఆరోపించారు. ప్రభుత్వ నిర్ణయాలపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని, ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. 22ఏ సమస్య పరిష్కారమయ్యే వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

కూకట్‌పల్లి నియోజకవర్గమంతా సమస్యను పరిష్కరించాలి

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ.. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో 22ఏ జాబితాలో చేర్చిన ప్రజల భూములను వెంటనే ఆ జాబితా నుంచి తొలగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఒక్క కూకట్‌పల్లి నియోజకవర్గానికే పరిమితమైన సమస్య కాదని, రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో ప్రజలు ఈ అంశంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రజల ఆస్తులకు సంబంధించిన సమస్యను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే పరిష్కరించాలని ఆయన కోరారు. ప్రజలకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని, సమస్య

పరిష్కారం అయ్యేంతవరకు వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం స్పందించి 22ఏలో చేర్చిన భూములపై సమగ్ర పరిశీలన జరిపి, అర్హులైన ప్రజల ఆస్తులను నిషేధిత జాబితా నుంచి తొలగించాలని నాయకులు డిమాండ్ చేశారు. ప్రజల ఆస్తుల పరిరక్షణ కోసం అవసరమైన స్థాయిలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కో-ఆర్డినేటర్ సతీష్ అరోరా, మాజీ కార్పొరేటర్లు మందాడి శ్రీనివాసరావు, ఆవుల రవీందర్‌రెడ్డి, పగడాల శిరీష్ బాబూరావు, సబిహా గౌసుద్దీన్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కొండాపూర్ మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా బి ప్రభుదాస్.

తెలుగు జ్యోతి దినపత్రిక సెప్టెంబర్ 11 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా, కొండాపూర్ మండలం, కొండాపూర్ గ్రామానికి చెందిన, బి ప్రభుదాస్ కాంగ్రెస్ పార్టీ కొండాపూర్ మండల ప్రధాన కార్యదర్శిగా ప్రకటించారు.
కాంగ్రెస్ పార్టీలో సీనియర్ క్రియాశీల కార్యకర్తగా, కొండాపూర్ మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ గా పని చేశారు. బి ప్రభుదాస్ ను కొండాపూర్ మండలం పార్టీ ప్రధాన కార్యదర్శిగా కొండాపూర్ మండలం నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డిసిసి అధ్యక్షురాలు తూర్పు నిర్మల జగ్గారెడ్డి కొండాపూర్ గ్రామానికి చెందిన ప్రభుదాస్ ను కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనట్లు ప్రకటించారు.

కొండాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గా జి నర్సింలు.

తెలుగు జ్యోతి దినపత్రిక సెప్టెంబర్ 11 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా, కొండాపూర్ మండలం న్యూస్, కొండాపూర్ మండలానికి చెందిన హరిదాస్పూర్ గ్రామ, జి నర్సింలు మాజీ సర్పంచ్, వారిని కొండాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జి నర్సింహులకు కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన అనుభవం కలదు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడుగా పనిచేశారు. కొండాపూర్ మండల ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గౌడ్ చర్ల నరసింహులు ను కొండాపూర్ మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డిసిసి అధ్యక్షురాలు తూర్పు నిర్మల జగ్గారెడ్డి కొండాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గా గౌడిచర్ల నరసింహులు ను ఎన్నిక చేసినట్టు ప్రకటించారు.

శేరిలింగంపల్లిలో ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన సీఈఓ సుదర్శన్‌రెడ్డి

తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 11:

తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్‌రెడ్డి ఐఏఎస్ శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గాన్ని సందర్శించి ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ--2026 ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఎన్నికల అధికారి, జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్ ఆయన వెంట ఉండి క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులు, ఇప్పటివరకు సాధించిన పురోగతిని వివరించారు.ఓటర్ల జాబితా సవరణలో భాగంగా క్షేత్రస్థాయిలో చేపడుతున్న కార్యక్రమాలను సీఈఓ స్వయంగా పరిశీలించి అధికారులతో వివరాలు తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఓటర్ల వివరాల పరిశీలన, సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో పూర్తి పారదర్శకత, ఖచ్చితత్వం పాటించాలని సుదర్శన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి దశను క్రమబద్ధంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ--2026 ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తూ ఎలాంటి తప్పులు లేకుండా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. అర్హులైన ప్రతి ఓటరుకు జాబితాలో స్థానం కల్పించడంతో పాటు అనర్హమైన, తప్పుగా నమోదైన వివరాలను నిబంధనల ప్రకారం సరిచేయడం ద్వారా నమ్మకమైన, తాజా ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని సూచించారు.

కొండాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా సంద గళ్ళ సునీల్.

తెలుగు జ్యోతి దినపత్రిక 11 సెప్టెంబర్ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా, కొండాపూర్ మండలం, తోగర్పల్లి గ్రామానికి చెందిన ఎస్ సునీల్ కాంగ్రెస్ పార్టీ క్రియాశీల కార్యకర్తగా పనిచేశారు. గతంలో ఎస్సీ సెల్ కొండాపూర్ మండల అధ్యక్షులుగా పనిచేశారు. కొండాపూర్ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల సమక్షంలో కొండాపూర్ మండలం ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా సంద గళ్ళ సునీల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొండాపూర్ మండలం ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తల సమక్షంలో ,ఎస్ సునీల్ ను కొండాపూర్ మండలం ఎస్సి విభాగం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని సంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షురాలు తూర్పు నిర్మల జయప్రకాశ్ రెడ్డి ప్రకటించారు.

అంజయ్యనగర్‌లో కిలో గంజాయి పట్టివేత

కూకట్‌పల్లి ఎక్సైజ్ పరిధిలో ఎస్టీఎఫ్ బృందం తనిఖీలు -- మహిళపై కేసు నమోదు

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 11 (తెలుగు జ్యోతి) :

కూకట్‌పల్లి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని అంజయ్యనగర్‌లో గంజాయి విక్రయాలు జరుగుతున్నాయన్న సమాచారంతో ఎస్టీఎఫ్ బృందం ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. సీఐ రమేష్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ సిబ్బందితో కలిసి చేపట్టిన తనిఖీల్లో గంజాయి విక్రయాలకు పాల్పడుతున్నట్లు అనుమానిస్తున్న ఓ మహిళ వద్ద నుంచి ఒక కిలో గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అధికారుల వివరాల ప్రకారం.. అంజయ్యనగర్‌లో గంజాయి విక్రయాలు జరుగుతున్నాయన్న విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్టీఎఫ్ బృందం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి తనిఖీలు చేపట్టింది. ఈ క్రమంలో కుదినేత సోని అనే మహిళ వద్ద గంజాయి గుర్తించడంతో దానిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఆమెపై కేసు నమోదు చేసి, తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టారు. గంజాయి పట్టివేతలో సీఐ రమేష్‌తో పాటు ఎస్సై మధు, హెడ్ కానిస్టేబుల్ సంతోష్ ప్రసాద్, కానిస్టేబుళ్లు రవి, రాహుల్, రాజేశ్వరి, ఖలీద్ పాల్గొన్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయితో పాటు నిందితురాలిని కూకట్‌పల్లి ఎక్సైజ్ స్టేషన్‌కు అప్పగించినట్లు సీఐ రమేష్ తెలిపారు. గంజాయి అక్రమ విక్రయాలు, రవాణాపై నిరంతరం నిఘా కొనసాగుతుందని ఎక్సైజ్ అధికారులు తెలిపారు.

ఆక్యుప్రెషర్ సేవలకు విజయ కు పద్మ చక్ర నేషనల్ పురస్కారం

తెలుగు జ్యోతి సెప్టెంబర్ 11 హైదరాబాద్:

ఆక్యుప్రెషర్ రంగంలో విశేష సేవలు అందించిన విజయ గారికి ప్రతిష్టాత్మక పద్మ చక్ర నేషనల్ పురస్కారం లభించింది. జీసీఎస్ వల్లూరు ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో విజయ గారికి ఈ పురస్కారాన్ని అందజేశారు.ఆక్యుప్రెషర్ ద్వారా ప్రజలకు ఆరోగ్యపరమైన సేవలు అందిస్తూ, ఈ రంగంలో చేసిన విశేష కృషికి గుర్తింపుగా విజయ గారిని జాతీయ స్థాయి పురస్కారానికి ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. తన సేవలను గుర్తించి ఈ గౌరవాన్ని అందించడం పట్ల విజయ గారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ పురస్కారం తన బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తులో కూడా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.
జీసీఎస్ వల్లూరు ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రాజు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్, వేణుగోపాలాచారి, సినీ నటుడు బాబుమోహన్ తదితరులు పాల్గొని విజయ గారిని అభినందించారు. ఆక్యుప్రెషర్ రంగంలో ఆమె అందిస్తున్న సేవలను ప్రముఖులు ప్రశంసిస్తూ, ఇలాంటి సేవలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విజయ గారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

అమావాస్య అన్నదాననికి విశేష స్పందన

కూకట్ పల్లి, సెప్టెంబర్ 11 (తెలుగు జ్యోతి) :

కూకట్ పల్లి జోన్, ఆల్విన్ కాలనీ సర్కిల్ వెంకటేశ్వర నగర్ డివిజన్ లోని దీనబందు కాలనీ లోగల అమ్మవారి ఆలయంలో దాతల సహకారంతో స్థానిక సీనియర్ నేత వెంకటేశ్వర శెట్టి ఆధ్వర్యంలో అమావాస్య కు నిర్వహిస్తున్న అన్నదాననికి విశేష స్పందన లభిస్తోంది. శుక్రవారం ఆషాఢ మాసం అమావాస్యను పురస్కరించుకొని నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి భక్తులు, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథి దేవ భూషనమ్, మీస వెంకటయ్య చిరంజీవి మంగలి బస్వరాజు, చెరన్ చిన్నారావు, శేషు, అనీల్, శ్రీహరి, రేణు కుమార్, శ్రీను మహేష్ ఏం.శంకర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

కొండాపూర్ మండలం యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా, జి వినీత్ రెడ్డి.

తెలుగు జ్యోతి దినపత్రిక సెప్టెంబర్ 11,సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం న్యూస్, చర్ల గోపులారం గ్రామానికి చెందిన, జి వినీత్ రెడ్డి గత పది సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీలో సీనియర్ క్రియాశీల కార్యకర్తగా పని చేసినారు. కొండాపూర్ మండలం నాయకులు, కార్యకర్తలు కొండాపూర్ మండల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డిసిసి అధ్యక్షురాలు తూర్పు నిర్మల జగ్గారెడ్డి, జి వినీత్ రెడ్డిని కొండాపూర్ మండలం యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనట్లు ప్రకటించారు.

కాంగ్రెస్ పార్టీ చర్ల గోపులారం గ్రామ శాఖ అధ్యక్షులుగా డి జానయ్య.

తెలుగు జ్యోతి దినపత్రిక సెప్టెంబర్ 11 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.

కొండాపూర్ మండలం, చర్ల గోపులారం గ్రామానికి చెందిన, డి జానయ్య కాంగ్రెస్ పార్టీలో గత 20 సంవత్సరాలుగా క్రియాశీల కార్యకర్తగా , చర్ల గోపులారం గ్రామ శాఖ అధ్యక్షులుగా,సీనియర్ నాయకులుగా పనిచేశారు. గతంలో వీరి సతీమణి , డీ కమలమ్మ జానయ్య చర్ల గోపులారం గ్రామ ఉపసర్పంచ్ గా పని చేశారు.కొండాపూర్ మండలం ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, చర్ల గోపులారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొండాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు పట్లోళ్ల మల్లారెడ్డి , చర్ల గోపులారం గ్రామ శాఖ అధ్యక్షులుగా డీ జానయ్య ను ఎన్నుకుంటున్నట్లు తెలిపారు. డిసిసి అధ్యక్షురాలు తూర్పు నిర్మల జగ్గారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులుగా డీ జానయ్యను నియమించినట్లు ప్రకటించారు.

సంగారెడ్డి జిల్లా (ఎన్ ఎస్ యు ఐ)ప్రెసిడెంట్ గా, తూర్పు భరత్ సాయి రెడ్డి.

తెలుగు జ్యోతి దినపత్రిక సెప్టెంబర్ 11 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా న్యూస్, సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ(ఎన్ ఎస్ యు ఐ) సంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా తూర్పు భరత్ సాయి రెడ్డిని ఎన్నుకున్నట్టు ప్రకటించారు. భరత్ సాయి రెడ్డి సంగారెడ్డి నియోజకవర్గంలో, సంగారెడ్డి జిల్లాలో క్రియాశీల కార్యకర్తగా పనిచేస్తున్నారు. తూర్పు భరత్ సాయి రెడ్డిని సంగారెడ్డి జిల్లా (ఎన్ ఎస్ యు ఐ) అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్ను కున్నట్లుగా ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర(ఎన్ ఎస్ యు ఐ) రాష్ట్ర అధ్యక్షుల వారి ఆదేశాలు, తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ ఆదేశాల మేరకు, డిసిసి సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు తూర్పు నిర్మల జయప్రకాశ్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా (ఎన్ ఎస్ యు ఐ) జిల్లా అధ్యక్షులుగా తూర్పు భరత్ సాయి రెడ్డిని నియమించినట్లు ప్రకటించారు .

బిఆర్ఎస్ పార్టీ లో చేరిన అట్టేపల్లి రామప్రభు..

కేటీఆర్ సమక్షంలో ఘనంగా చేరిక శేరిలింగంపల్లిలో రాజకీయ సమీకరణాలకు కొత్త ఊపు..

తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి సెప్టెంబర్ 11:

శేరిలింగంపల్లి లో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, సామాజిక సేవా కార్యక్రమాలతో ప్రజలకు మరింత చేరువైన అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు అట్టేపల్లి రామప్రభు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు , పార్టీ సీనియర్ నాయకులు మాధవరం రంగారావు , సీనియర్ నాయకులుసిద్ధనబోయిన పురుషోత్తం యాదవ్ ఆధ్వర్యంలో అట్టేపల్లి రామప్రభు బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్నారు.రామప్రభు తో పాటు అడప అజయ్, సోంటెనా గంగాధర్, రాజు, రాజేష్, శ్రీశైలం, ఎ ఆర్ పి టీమ్ సభ్యులు తదితరులు కూడా బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

సేవ నుంచి రాజకీయ ప్రజా

ప్రస్థానం వైపు మరో అడుగు..

సుదీర్ఘకాలంగా ప్రజల మధ్య ఉంటూ వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రామప్రభు బిఆర్ఎస్ చేరిక శేరిలింగంపల్లి రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది.ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకున్న వ్యక్తిగా, ప్రజా సేవను మరింత విస్తృత స్థాయికి తీసుకెళ్లేందుకు రాజకీయ వేదిక అవసరమనే ఉద్దేశంతోనే బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు రామప్రభు తెలిపారు.బీఆర్ఎస్ పార్టీ నాయకత్వంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూనే, ప్రజా సమస్యలపై మరింత దూకుడుగా పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా రామ ప్రభు

ప్రజల మధ్య చేసిన సేవకు ఇప్పుడు రాజకీయ బలం తోడైంది ప్రజల కొంతుకగా మరింత బలంగా ముందుకు సాగుతాం అని పదవి కోసం కాదు ప్రజల కోసం పనిచేయడానికి రాజకీయాల్లోకి వచ్చాం.ప్రజల నమ్మకమే మా బలం బీఆర్ఎస్ జెండా కింద ప్రజా సేవే మా లక్ష్యం.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు మారబోయిన రవికుమార్ యాదవ్,కలిదిండి రోజా,బీఎస్ఎన్ కిరణ్ యాదవ్, గోపరాజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నాగులవంచ ప్రభుత్వ జూనియర్ కళాశాల వివాదం: లెక్చరర్‌పై చర్యలు తీసుకోవాలని పూర్వ విద్యార్థులు, ప్రజాసంఘాల డిమాండ్...

చింతకాని సెప్టెంబర్ 11 తెలుగు జ్యోతి ప్రతినిధి ;

నాగులవంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇటీవల విద్యార్థులు చేపట్టిన ధర్నా, అక్కడ జరుగుతున్న పరిణామాలపై కళాశాల పూర్వ విద్యార్థులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు మరియు ప్రజాసంఘాల నాయకులు తీవ్రంగా స్పందించారు.సమస్యను పరిష్కరించాల్సింది పోయి, సరస్వతి నిలయమైన కళాశాలలోకి బయటి రాజకీయ శక్తులను ప్రవేశపెట్టి, నిజాయితీగా పనిచేసే మిగతా అధ్యాపకుల వ్యక్తిత్వాన్ని హననం చేస్తూ మాట్లాడటం సరైన పద్ధతి కాదని వారు మండిపడ్డారు.

4 ఏళ్లుగా బోధనా సమస్య...

గత నాలుగు సంవత్సరాలుగా కళాశాలలో ఇంగ్లీష్ సబ్జెక్టు బోధన సరిగా లేక విద్యార్థులు తీవ్ర తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 2024లోనే ఈ అంశాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ సమస్యను పట్టించుకోకపోవడం బాధాకరమని నాయకులు పేర్కొన్నారు. చదువుకోవాలనే తపనతో ఉన్న విద్యార్థులపై వ్యక్తిగత వేధింపులకు పాల్పడుతూ "అసేయ్, ఒరేయ్, నీయమ్మ" వంటి అభ్యంతరకర పదజాలంతో వెకిలి చేష్టలు చేస్తున్న సదరు ఇంగ్లీష్ అధ్యాపకుడిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.?రాజకీయం చేయడం తగదు కుల పంచాయితీలు, వర్గపోరుపై ఆగ్రహం

కేవలం విద్యార్థులకు, ఒక అధ్యాపకుడికి మధ్య జరిగిన

ఈ సంఘటనను కొందరు స్వార్థ రాజకీయాలకు వాడుకోవడం సరికాదని నాయకులు హెచ్చరించారు.

ప్రధాన సమస్యను పక్కదారి పట్టించేందుకు విద్యాసంస్థల్లో కులాల పంచాయతీలు, సిబ్బంది మధ్య వర్గపోరు అనే అంశాలను తెరపైకి తెస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.తప్పు చేసిన అధ్యాపకుడిని కాపాడేందుకు కొంతమంది రాజకీయ నాయకులు ప్రత్నిస్తున్నారని, తీరు మార్చుకోకపోతే రాబోయే రోజుల్లో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నిస్వార్థంగా పనిచేస్తూ నాణ్యమైన విద్యనందించే అధ్యాపకులపై ఎలాంటి దాడులు చేసినా సహించేది లేదని స్పష్టం చేశారు.

విద్యాశాఖ అధికారుల సానుకూల స్పందన

సుదీర్ఘ చరిత్ర కలిగిన నాగులవంచ జూనియర్ కళాశాలకు, అక్కడ చదువుకుంటున్న విద్యార్థుల భవిష్యత్తుకు అంతిమంగా న్యాయం జరగాలని విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. ఈ విషయమై జిల్లా విద్యాశాఖ అధికారులతో మాట్లాడగా, వారు సానుకూలంగా స్పందించి పూర్తి సమాచారం సేకరించి తప్పు చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు.

హాజరైన ముఖ్యాంశాల నాయకులు

ఈ కార్యక్రమంలో బిఎస్పి మధిర నియోజకవర్గం ఇంచార్జ్ దారేల్లి రమేష్, నాగులవంచ సర్పంచ్ వీరబాబు, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నాగయ్య నారపోగు, చింతకాని మండలం టిఆర్ఎస్ పార్టీ ఉద్యమ నాయకులు దర్శ బాలకృష్ణ, మండల నాయకులు ఐయితం ఆదినారాయణ పాల్గొన్నారు.?అలాగే ఎమ్మార్పీఎస్ చింతకాని మండల మాజీ అధ్యక్షులు గుండ్ల రాంబాబు, స్వేరో మధిర నియోజకవర్గం అధ్యక్షులు శ్యామ్, బోనకల్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మాగి ముకేశ్, ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు నాగేంద్ర బాబు నారపోగు, ఎస్టి సెల్ మండల నాయకులు కొమ్ము కృష్ణ, జొన్నలగడ్డ పుల్లారావు, కొమ్ము నరేష్, కోట వెంకట రత్నం, చెట్టిపోగు నాగరాజు తదితరులు పాల్గొని మద్దతు తెలిపారు.

అనంతసాగర్ అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా పోషకాహార మాసోత్సవాలు...

పౌష్టికాహారంపై అవగాహన కల్పించిన అధికారులు - చిన్నారులు, తల్లులకు సూచనలు...

చింతకాని, సెప్టెంబర్11 తెలుగు జ్యోతి ప్రతినిధి:

చింతకాని మండలం అనంతసాగర్ గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహార మాసోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు.

సమతుల్య ఆహారంతో ఆరోగ్యకరమైన జీవనం..

కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు మాట్లాడుతూ.. పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో అవసరమని తెలిపారు. ప్రతిరోజూ తీసుకునే ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు వంటి పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను తప్పనిసరిగా చేర్చాలని సూచించారు.చిన్నారుల్లో రక్తహీనత, పోషకాహార

లోపాన్ని నివారించేందుకు తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

పోషకాహారంపై అవగాహన కార్యక్రమాలు..

పోషకాహార మాసోత్సవాల్లో భాగంగా వివిధ రకాల పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను ప్రదర్శించి, వాటి ప్రయోజనాలను వివరించారు. పిల్లలు, తల్లులు ఆరోగ్యంగా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్ఎం పూర్ణచంద్రరావు, గ్రామ సెక్రెటరీ నాగేశ్వరరావు, అంగనవాడి టీచర్ పి. ఉమ, ఏఎన్ఎం. సంధ్య అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, తల్లులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

కొండాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జోగన్న గారి ప్రవీణ్ కుమార్.

తెలుగు జ్యోతి దినపత్రిక సెప్టెంబర్ 11 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా ,కొండాపూర్ మండలం, మల్కాపూర్ గ్రామానికి చెందిన జోగన్న గారి ప్రవీణ్ కుమార్ కొండాపూర్ మండలం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ మండలం ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని జోగన్న గారి ప్రవీణ్ కుమార్ ను కొండాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జోగన్న గారి ప్రవీణ్ కుమార్ తండ్రిగారు స్వర్గీయ నరసింహులు మల్కాపూర్ గ్రామానికి సర్పంచ్ గా పని చేశారు. మల్కాపూర్ గ్రామ ప్రజల మండలాలు పొందినారు. వారు గ్రామానికి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినారు.జోగన్న గారి ప్రవీణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో గత 20 సంవత్సరాలుగా క్రియాశీల కార్యకర్తగా పని చేసినారు. ప్రస్తుతం జోగన్న గారి ప్రవీణ్ కుమార్ మల్కాపూర్ ఉప సర్పంచ్ గా పనిచేస్తున్నారు.

ఈ విషయాన్ని సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షురాలు శ్రీమతి తూర్పు నిర్మల జగ్గారెడ్డి కొండాపూర్ మండలం ఉపాధ్యక్షులుగా జోగన్న గారి ప్రవీణ్ కుమార్ ను ఎన్నిక చేసినట్టు ప్రకటించారు.

మధిర నియోజకవర్గంలో పేదల వైద్య రక్షకుడు "నవ శకం" మేకల రమేష్....

అతి తక్కువ ఖర్చుతోనే సంక్లిష్ట గుండె, కంటి ఆపరేషన్లు.. ఉచిత వైద్య శిబిరాలతో ప్రజల గుండెల్లో చోటు!...

మధిర సెప్టెంబర్ 11 తెలుగు జ్యోతి ప్రతినిధి;

మధిర నియోజకవర్గ పరిధిలోని నిరుపేదలకు వైద్య సేవలు అందిస్తూ, ఎల్లవేళలా ప్రజల్లో ఉంటూ నవ శకం వ్యవస్థాపక అధ్యక్షులు మేకల రమేష్ తన ఉదారతతో అందరి మన్ననలు పొందుతున్నారు.గ్రామ గ్రామాన ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఉచిత తనిఖీలు, మందుల పంపిణీ. ఖరీదైన గుండె శస్త్రచికిత్సలను నిరుపేదలకు అతి తక్కువ ఖర్చుతోనే అందేలా చొరవ. చూపు మందగించిన పేదలకు అత్యంత తక్కువ ఖర్చుతో కంటి ఆపరేషన్లు పూర్తి.

నిరంతరం ప్రజల్లోనే...

రాజకీయాలకు అతీతంగా ప్రజా సేవకే తొలి ప్రాధాన్యం ఇస్తూ సాగుతున్న "నవ శకం' 'ప్రస్థానం.మధిర నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో వైద్య సదుపాయాలు లేక ఇబ్బందిపడుతున్న పేదలకు "నవ శకం" సంస్థ ఒక పెద్ద దిక్కుగా మారింది. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మేకల రమేష్ ఆధ్వర్యంలో వరుసగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ, వ్యాధుల పట్ల గ్రామీణులకు అవగాహన కల్పిస్తున్నారు. ?రెక్కాడితే గానీ డొక్కాడని నిరుపేదలకు గుండె సంబంధిత జబ్బులు లేదా కంటి సమస్యలు వస్తే లక్షల రూపాయలు ఖర్చు పెట్టలేని పరిస్థితి. ఈ విషయాన్ని గుర్తించిన మేకల రమేష్, ప్రముఖ వైద్యులతో సంప్రదింపులు జరిపి అతి తక్కువ ఖర్చుతోనే ఎంతోమందికి క్లిష్టమైన గుండె ఆపరేషన్లు మరియు కంటి శస్త్రచికిత్సలు చేయించారు.తాము రూపాయి ఖర్చు చేయలేని స్థితిలో తమకు పునర్జన్మ ప్రసాదించారంటూ లబ్ధిదారులు మేకల రమేష్‌పై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. నిత్యం ప్రజల మధ్యే ఉంటూ వారి కష్టసుఖాలు తెలుసుకుంటున్న రమేష్ సేవలను మధిర నియోజకవర్గ ప్రజలు కొనియాడుతున్నారు.

బోనకల్ కేంద్రంలో సిపిఎం మధిర డివిజన్ సమావేశం నిర్వహణ...

నవంబర్ 15న నల్గొండలో జరిగే ఆలిండియా కిసాన్ జాతీయ బహిరంగ సభను విజయవంతం చేయండి....

పోతినేని సుదర్శన్ రావు పిలుపు...

బోనకల్ సెప్టెంబర్ 11 తెలుగు జ్యోతి ప్రతినిధి;

బోనకల్ మండల కేంద్రంలోని వి.వి.ఆర్ ఫంక్షన్ హాల్ నందు దొండపాటి నాగేశ్వరరావు అధ్యక్షతన సిపిఎం మధిర డివిజన్ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు హాజరై మాట్లాడారు. నవంబర్ 15వ తేదీన నల్గొండ జిల్లా కేంద్రంలో జరిగే ఆలిండియా కిసాన్ జాతీయ మహాసభల బహిరంగ సభకు మధిర డివిజన్‌లోని ప్రతి గ్రామం నుండి రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.గడిచిన మూడేళ్ల కాలంలో రైతు సమస్యలపై సాగించిన పోరాటాలు, సాధించిన విజయాలపై మహాసభల్లో సుదీర్ఘంగా చర్చిస్తామని సుదర్శన్ రావు తెలిపారు. రాబోయే మూడేళ్లలో రైతాంగ సమస్యల పరిష్కారానికి, వారి ఆర్థికాభివృద్ధికి అవసరమైన సమగ్ర ప్రణాళికలను ఈ మహాసభల్లో రూపొందించనున్నట్లు పేర్కొన్నారు. 1948 నుండి 1952 వరకు కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసం సాగిందని గుర్తుచేశారు. ఆనాడు పేదలను దోచుకున్న జమీందారులు, పటేల్, పట్వారీలపై పోరాడి లక్షలాది ఎకరాల భూమిని పేదలకు పంచిన ఘనత కమ్యూనిస్టులదేనని వివరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, జిల్లా మాజీ కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు, మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాల్ రావు, సిఐటియు జిల్లా కార్యదర్శి కళ్యాణ వెంకటేశ్వరరావు తదితరులు ప్రసంగించి, పార్టీ బలోపేతానికి, రైతు ఉద్యమ విస్తరణకు పిలుపునిచ్చారు.ఈ విస్తృతస్థాయి సమావేశంలో పలు ప్రజాసంఘాల, పార్టీ విభాగాలు మరియు మండలాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.పార్టీ సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మెరుగు సత్యనారాయణ, ఎర్ర శ్రీనివాస్ రావు, మధిర డివిజన్ కార్యదర్శి పాపినేని రామ నరసయ్య.మధిర డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు జోన్నలగడ్డ సునీత, పయ్యావుల ప్రభావతి. నవ తెలంగాణ ఖమ్మం జిల్లా మేనేజర్ ఎస్.డి. జావీద్, జిల్లా సర్కులేషన్ ఇంచార్జ్ ఇరుగు వెంకటేశ్వర్లు. వివిధ మండలాల సిపిఎం కార్యదర్శి లు బట్టు పురుషోత్తం (ముదిగొండ), ఉపేందర్ (చింతకాని), కిలారు సురేష్ (బోనకల్), పడకంటి మురళి (మధిర అర్బన్), మంద సైజులు (మధిర రూరల్), మద్దాల ప్రభాకర్ (ఎర్రుపాలెం). వీరితో పాటు డివిజన్, మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223

బోనకల్‌లో బాలల విద్య, రక్షణపై స్టేక్‌హోల్డర్స్ సంప్రదింపుల సమావేశం...

బోనకల్ సెప్టెంబర్ 11 తెలుగు జ్యోతి ప్రతినిధి;

బాలల విద్య, రక్షణ, హక్కుల పరిరక్షణ మరియు సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వ శాఖలు, కమ్యూనిటీ ఆధారిత సంస్థలు స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని పలువురు ప్రతినిధులు స్పష్టం చేశారు. స్థానిక ఎం ఆర్ సి సెంటర్, బోనకల్లో బాలల విద్య మరియు రక్షణ అంశాలపై ప్రభుత్వ శాఖలు, సిపిఓల ప్రతినిధులతో ప్రత్యేక సంప్రదింపుల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ?ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మణ్, మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య, ఐసిడిఎస్ సిడిపిఓ షకీరా బేగం, హెల్త్ సూపర్వైజర్ వెంకటేశ్వరరావు, సిడిపిఓ సూపర్వైజర్ రమాదేవి, పోలీస్ కానిస్టేబుల్ ఆదిత్య పాల్గొని బాలల విద్య, ఆరోగ్యం, భద్రత మరియు రక్షణ అంశాలపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ?సమావేశంలో చర్చించిన బాలలు పాఠశాలల్లో నిరంతరం కొనసాగేలా చూడటంతో పాటు, బడి మానేసిన పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించడం.బాల కార్మిక వ్యవస్థ, బాల్యవివాహాలను సమర్థవంతంగా నివారించడం మరియు బాలలపై జరిగే

హింస, దోపిడీని అరికట్టడం. బాలల ఆరోగ్యం, పోషణపై దృష్టి సారించడం మరియు బాలల హక్కులపై తల్లిదండ్రులు, సమాజంలో విస్తృత అవగాహన పెంపొందించడం.గ్రామస్థాయిలో బాలలకు ఎదురయ్యే సమస్యలను ముందే గుర్తించి సంబంధిత ప్రభుత్వ శాఖల దృష్టికి తీసుకెళ్లాలని, అవసరమైన సమయాల్లో పిల్లలకు తక్షణ సహాయం, రక్షణ అందించాలని అధికారులు సూచించారు. పాఠశాలలు, తల్లిదండ్రులు, ప్రభుత్వ శాఖలు మరియు సమాజం మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. ?ఈ సమావేశంలో సిఆర్ఐ ప్రతినిధులు విజయ్ కుమార్, సురేష్, అరుణ, నరసమ్మ, గురవమ్మ, రాణి, లాల్ బి, ఉషా పాల్గొని బాలల హక్కుల పరిరక్షణ, విద్యా హక్కు, గ్రామస్థాయిలో బాలల రక్షణ వ్యవస్థలను బలోపేతం చేసేందుకు పలు సూచనలు చేశారు. బాలల సమస్యల పరిష్కారంలో కేవలం ఒక శాఖ మాత్రమే కాకుండా అన్ని ప్రభుత్వ విభాగాలు, స్వచ్ఛంద సంస్థలు, తల్లిదండ్రులు సమిష్టిగా పనిచేసినప్పుడే స్థిరమైన ఫలితాలు సాధ్యమవు తాయని ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. చివరిగా "ప్రతి బాలుడు బడిలో ఉండాలి -- ప్రతి బాలుడు సురక్షితంగా ఉండాలి -- ప్రతి బాలుడి హక్కులు పరిరక్షించబడాలి" అనే ప్రధాన లక్ష్యంతో భవిష్యత్తులోనూ సమన్వయ కార్యక్రమాలు కొనసాగించాలని తీర్మానించారు.

ఆక్యుప్రెషర్ సేవలకు సుకన్య కు పద్మ చక్ర నేషనల్ పురస్కారం

తెలుగు జ్యోతి సెప్టెంబర్ 11 హైదరాబాద్:

ఆక్యుప్రెషర్ రంగంలో విశేష సేవలు అందించిన సుకన్య గారికి ప్రతిష్టాత్మక పద్మ చక్ర నేషనల్ పురస్కారం లభించింది. జీసీఎస్ వల్లూరు ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో విజయ గారికి ఈ పురస్కారాన్ని అందజేశారు.ఆక్యుప్రెషర్ ద్వారా ప్రజలకు ఆరోగ్యపరమైన సేవలు అందిస్తూ, ఈ రంగంలో చేసిన విశేష కృషికి గుర్తింపుగా సుకన్యగారిని జాతీయ స్థాయి పురస్కారానికి ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. తన సేవలను గుర్తించి ఈ గౌరవాన్ని అందించడం పట్ల సుకన్య గారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ పురస్కారం తన బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తులో కూడా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. జీసీఎస్ వల్లూరు ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రాజు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్, వేణుగోపాలాచారి, సినీ నటుడు బాబుమోహన్ తదితరులు పాల్గొని సుకన్య గారిని అభినందించారు.ఆక్యుప్రెషర్ రంగంలో ఆమె అందిస్తున్న సేవలను ప్రముఖులు ప్రశంసిస్తూ, ఇలాంటి సేవలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సుకన్య గారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

హైదరాబాద్‌లో ఘనంగా పద్మచక్ర జాతీయ పురస్కారాల ప్రదానోత్సవం

తెలుగు జ్యోతి హైదరాబాద్, సెప్టెంబర్ 11:

పద్మచక్ర జాతీయ పురస్కారాల ప్రదానోత్సవం శుక్రవారం, సెప్టెంబర్ 11న విజయవంతంగా జరిగింది. రవీంద్ర భారతి మెయిన్ హాల్లో జరిగింది.
దేవునికి మరియు మానవాళికి అంకితభావంతో సేవ చేసిన వ్యక్తులను గౌరవించేందుకు, ఉషా రాణి మెమోరియల్ ట్రస్ట్ , బి.కె. ఆధ్యాత్మిక వైద్యురాలు రాధిక లెల్లా మరియు జిసిఎస్ వల్లూరి ఫౌండేషన్‌ల

సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది .
మొత్తం 19 మంది దైవ ఆత్మలకు పద్మ చక్ర జాతీయ పురస్కారాలతో సత్కరించారు , వీరిలో 7 మంది మౌంట్ అబూ మరియు హైదరాబాద్ నుండి 12 మంది దైవ ఆత్మలు పాల్గొన్నారు
మౌంట్ అబు నుండి 7 దివ్య ఆత్మలు
బి.కె. కరుణా భాయ్ / దాదా జీ
బి.కె. మున్ని దీదీ జీ
బి.కె. సెల్వం
బి.కె. బనసరి లాల్ భాయ్
బి.కె. శ్రీకాంత్ భాయ్
బి.కె. సుప్రియ సోదరి

బి.కె. రమేష్ భాయ్
హైదరాబాద్ నుండి 12 మంది దైవ ఆత్మలు
రాజయోగిని బి
బి.కె. మంజు బెహెన్
బి.కె. నిర్మల బెహెన్
బి.కె. సరళ బెహెన్
బి.కె. సరోజిని బెహెన్
బి.కె. జ్యోతి బెహెన్
బి.కె. సుధా బెహెన్
బి.కె. రాజయోగిని లక్ష్మి బెహెన్
బి.కె. సునీత బెహెన్
బి.కె. రాజ్ కుమారి బెహెన్
బి.కె. ఉమా రాణి బెహెన్
బి.కె. నీలిమ సోదరి.
ఈ కార్యక్రమానికి జిసిఎస్ వల్లూరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు , డాక్టర్ విఆర్ శ్రీనివాస్ రాజు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ రెడ్డి, శ్రీ వేణుగోపాలాచారి, శ్రీ బాబు మోహన్ మరియు ఇతర విశిష్ట అతిథులతో సహా ప్రముఖులు మరియు ముఖ్య అతిథులు హాజరయ్యారు .

బిగురువులకు ఘన సన్మానం.. కళలకు పెద్దపీట

బిగురువందనం--వినాయక చవితి వేడుకలు ఘనంగా..
నాట్య గురువు డాక్టర్ నిర్మలా విశ్వేశ్వరరావుకు సన్మానం
బికార్యక్రమాన్ని జై జవాన్.. జై కిసాన్.. జై కళాకార్ ఁ గ్లోబల్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో నిర్వహించగా,
సంస్థ అధ్యక్షుడు లయన్ కె.వి. రమణారావు. ఏర్పాట్లను పర్యవేక్షించారు.

హైదరాబాద్ సెప్టెంబర్, 11 (తెలుగు జ్యోతి ప్రతినిధి):

జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం, వినాయక చవితి సందర్భంగా జై జవాన్.. జై కిసాన్.. జై కళాకార్ ఁ గ్లోబల్ఈవెంట్స్ఆధ్వర్యంలోనిర్వహించినగురువందనం--వినాయక చవితి వేడుకలు శుక్రవారం లక్డీకపూల్‌లోని రవీంద్రభారతి మెయిన్ హాల్‌లో ఘనంగా జరిగాయి. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, కళాకారులు, నృత్య, సంగీత గురువులు పాల్గొన్నారు.కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ శ్రీ రాజయ్య శిరిసిల్ల, తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీ కోలేటి దామోదర్ గుప్తా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ప్రముఖ టీవీ, సినీ నటి శ్రీమతి జ్యోతి రెడ్డి గౌరవ అతిథిగా హాజరయ్యారు.ఫిల్మ్ అండ్ టీవీ కొరియోగ్రాఫర్ డా. శ్రీకాంత్ గౌడ్, నిర్మలా నృత్య నికేతన్ డైరెక్టర్ డా. నిర్మలా విశ్వేశ్వరరావు, శివ పార్వతి నాట్య అకాడమీ వ్యవస్థాపకుడు, దర్శకుడు శ్రీ చెట్టి నాగశేఖర్, ఎం.ఏ. ఆర్ట్స్, గిన్నిస్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ శ్రీమతి షీలా రమణి, స్పందన నృత్య కేళి స్కూల్ ఆఫ్ డాన్స్, స్పందన చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, డైరెక్టర్ డా. నమాని రవికుమార్ తదితరులు ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు.నాట్య గురువు: డాక్టర్ నిర్మల విశ్వేశ్వరరావు సన్మానం కార్యక్రమంలోనాట్యరంగానికి విశేష సేవలు అందిస్తున్న డాక్టర్నిర్మలావిశ్వేశ్వరరావును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కోలేటి దామోదర గుప్తా, కె.వి. రమణారావు, దైవజ్ఞశర్మ తదితరులు ఆమెను సత్కరించి అభినందనలు తెలిపారు.కళలు, సంగీతం, నృత్యం వంటి భారతీయ సంప్రదాయ కళారూపాలను భావితరాలకు అందించడంలో గురువుల పాత్ర ఎంతో కీలకమని కార్యక్రమ నిర్వాహకులు పేర్కొన్నారు. కళలను ప్రోత్సహిస్తూ గురువులను గౌరవించడం సమాజ బాధ్యతగా భావించాలని వారు అన్నారు.పలువురు కళా గురువులకు గుర్తింపుకార్యక్రమంలో సంగీత ఉపాధ్యాయులుగా చండీ ప్రసన్న కరంచెటి (షణ్ముఖప్రియ సంగీత అకాడమీ, గుల్బర్గా), శ్రీమతి భారతి, కొండపల్లి నవ్య (సారాణి మ్యూజిక్ అకాడమీ) తదితరులు పాల్గొన్నారు.డ్యాన్స్ టీచర్లుగా మిస్ రెధి బిల్లకంటి (కలరంజని డాన్స్ అకాడమీ), మిస్ ఏ. లలిత జ్యోతిర్మయి (సారాణి మ్యూజిక్ అకాడమీ), మిస్ ఐశ్వర్య (శ్రీదేవి గోవిందరాజు నాట్యశాల), మిస్ వడ్డి జ్ఞానేశ్వరి (నాట్యేశ్వరి కళాక్షేత్ర ఁ భారతి అకాడమీ), మిస్ వందన తోట, మిస్ నివేదిత పి.ఎన్. భట్ (నివేధ్యం కేరళ క్లాసికల్ డాన్స్ అకాడమీ), యోగా--డ్యాన్స్ టీచర్ కె. పూర్ణ సాయి (ఎస్ఎస్‌డి యోగశాల ఁ కళాక్షేత్ర) తదితరులు పాల్గొన్నారు.ప్రపంచ రికార్డుల్లో నమోదుకార్యక్రమంలో పాల్గొన్న గురువులు, మాస్టర్స్ పేర్లను నిబంధనలు, షరతులకు లోబడి వివిధ ప్రపంచ రికార్డు సంస్థల రికార్డుల్లో నమోదు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. క్లాసికల్ మ్యూజిక్ మాస్టర్స్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, సంగీత--నృత్య మాస్టర్స్ బుక్ ఆఫ్ రికార్డ్స్, క్లాసికల్ డాన్స్ మాస్టర్స్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, ఆల్ ఆర్ట్‌ఫార్మ్ మాస్టర్స్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ వంటి విభాగాల్లో నమోదు చేయనున్నట్లు పేర్కొన్నారు.ప్రతి పాల్గొనేవారికి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తి, కళారూపాల పరిరక్షణకు వేదికగా ఈ కార్యక్రమం నిలిచింది.ఈ కార్యక్రమాన్ని జై జవాన్.. జై కిసాన్.. జై కళాకార్ ఁ గ్లోబల్ ఈవెంట్స్ ఆధ్వర్యంలోనిర్వహించగా, సంస్థ అధ్యక్షుడు లయన్ కె.వి. రమణారావు తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. "యువతకు జయము.. రైతుకు జయము.. కళాకారునికి జయము" అనే సందేశంతో కళాకారులను, గురువులను ప్రోత్సహించాల్సిన అవసరాన్ని నిర్వాహకులు వివరించారు.

డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలి

నిరుద్యోగుల భవిష్యత్‌తో ప్రభుత్వం చెలగాటం
అవినీతిపై బహిరంగ చర్చకు కూన రవికుమార్ సిద్ధమా?
ఆమదాలవలస వైసీపీ ఇన్‌చార్జి చింతాడ రవికుమార్ ధ్వజం

తెలుగు జ్యోతి న్యూస్‌శ్రీకాకుళం:

రాష్ట్రంలో డీఎస్సీ నియామకాల వ్యవహారంలో కూటమి ప్రభుత్వం అక్రమాలకు పాల్పడుతోందని ఆముదాలవలస నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి చింతాడ రవికుమార్ ఆరోపించారు. డీఎస్సీకి సంబంధించి రోజుకో కొత్త అంశం వెలుగులోకి వస్తున్న నేపథ్యంలో సమగ్ర దర్యాప్తు కోసం సీబీఐ విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు.టెట్, డీఎస్సీ పరీక్షలు రాయకుండా, అర్హతలు లేకుండా స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు ఇచ్చారనే ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. జీవో 47, అనంతరం తీసుకొచ్చిన జీవో 56తో పాటు స్పోర్ట్స్ కోటా నియామకాల్లోనూ అనేక అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఫేక్ సర్టిఫికెట్లు, బోగస్ టోర్నమెంట్ల పేరుతో ఉద్యోగాలు కల్పించారనే ఆరోపణలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని కోరారు.డీఎస్సీ అక్రమాలపై ఎమ్మెల్యే కూన రవికుమార్ చర్చకు రావాలని చింతాడ రవికుమార్ సవాల్ చేశారు. తాము లేవనెత్తే ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని, తేదీ, సమయం, స్థలం ఖరారు చేస్తే బహిరంగ చర్చకు సిద్ధమని అన్నారు. సాఫ్ట్‌బాల్ స్పోర్ట్స్ కోటా సర్టిఫికెట్ల వ్యవహారంపై కూడా సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.నిరుద్యోగుల భవిష్యత్‌కు సంబంధించిన అత్యంత కీలకమైన డీఎస్సీ నియామకాల్లో ఎలాంటి అక్రమాలకు తావులేకుండా ప్రభుత్వం వాస్తవాలను ప్రజల ముందుంచాలని చింతాడ రవికుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపి సీనియర్ నాయకులు, వివిధవాదాల్లో ఉన్ననాయకులుపాల్గొన్నారు.

ఆక్యుప్రెషర్ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించిన కోఆర్డినేటర్ మాణిక్య వీణ

నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి సెప్టెంబర్ 11

మియాపూర్ మయూరి నగర్ లో ఆక్యుప్రెషర్ శోధ్ పరీక్షన్ ఏవం అప్చార్ సంస్థాన్ 1995 నుండి సేవందిస్తున్న ఆక్యుప్రెషర్ ఇన్స్టిట్యూట్, కోఆర్డినేటర్ మాణిక్య వీణ ఆధ్వర్యంలో, తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు వచ్చిన ఆక్యుప్రెషర్ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఁ ఆంధ్రప్రదేశ్ నుండి అనేక ఆక్యుప్రెషర్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మయూరి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, మియాపూర్‌లో స్పైన్ కప్పింగ్ ఁ ఫేస్ కప్పింగ్‌పై ప్రత్యేకమైన ప్రాక్టికల్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు ఎంతో ఆసక్తితో వర్క్‌షాప్‌లో పాల్గొని, వివిధ కప్పుపింగ్ టెక్నిక్‌లను ప్రాక్టికల్‌గా నేర్చుకున్నారు. దీనివలన విద్యార్థులకు నాలెడ్జ్, ప్రాక్టికల్ ఎక్స్పీరియన్స్ ఁ కాన్ఫిడెన్స్ అందించడంతో పాటు, ఆక్యుప్రెషర్ థెరపీని నేర్చుకునేందుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు..

తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

"36 గంటల జాతీయ స్థాయి హ్యాకథాన్ స్పెకాథాన్ 2026 ఘనంగా ప్రారంభం"

తెలుగు జ్యోతి హైదరాబాద్, సెప్టెంబర్ 11:

సెయింట్ పీటర్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం 36 గంటల జాతీయ స్థాయి హ్యాకథాన్ "స్పెకాథాన్ 2026" ఘనంగా ప్రారంభమైంది. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి 1,200 కి పైగా అబ్‌స్ట్రాక్ట్‌లు రాగా, వాటిలో ఉత్తమమైన 65 జట్లు ఈ ప్రతిష్టాత్మక హ్యాకథాన్‌లో పాల్గొనేందుకు ఎంపికయ్యాయి.

విద్యార్థులలో సృజనాత్మక ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యాలు, సాంకేతిక ప్రావీణ్యం, జట్టు స్ఫూర్తి మరియు ఆవిష్కరణలను ప్రోత్సహించడమే ఈ హ్యాకథాన్ ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. 36 గంటల పాటు జరిగే ఈ పోటీలో పాల్గొనే జట్లు తమ వినూత్న ఆలోచనలను ఆచరణాత్మక సాంకేతిక పరిష్కారాలుగా మార్చనున్నాయి.ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి మరియు కరస్పాండెంట్ శ్రీ టి.వి. రెడ్డి; అకడమిక్ డైరెక్టర్ శ్రీమతి టి. సరోజా రెడ్డి; అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ శ్రీ టి.

అనూరాగ్ రెడ్డి; ప్రిన్సిపాల్ డా. కె. వెంకట రావు; వైస్ ప్రిన్సిపాల్ డా. ప్రసన్న కుమార్; సిఎస్ఇ అలైడ్ విభాగాల డీన్ డా. ఇ. మధుసూదన రెడ్డి; మరియు సిఎస్ఇ (ఏఐ ఎ ఎంఎల్) విభాగాధిపతి డా. పి. దీపన్ గార్లతో పాటు అధ్యాపకులు మరియు ఈవెంట్ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మైక్రోసాఫ్ట్ వీ365 కోర్ IDC – కోపైలట్ ఎక్స్‌టెన్సిబిలిటీ విభాగం సీనియర్ అప్లైడ్ సైంటిస్ట్ శ్రీ తేజాన్ సాహు హాజరయ్యారు. కళాశాల పూర్వ విద్యార్థి, టిసిఎస్ సీనియర్ ప్రోగ్రామ్ మేనేజర్ మరియు మెంటార్ అయిన శ్రీ ఠాకూర్ అక్షయ్ సింగ్ కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆధునిక సాంకేతికతను సమర్థవంతంగా ఉపయోగించుకుని, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని వారు విద్యార్థులను ప్రోత్సహించారు.స్పెకాథాన్ 2026 విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు.

కొండాపూర్ మండల కాంగ్రెస్ మైనార్టీ యూత్ ప్రెసిడెంట్ ఎండి మోసిన్.

కాంగ్రెస్ పార్టీ మండల మైనార్టీ యూత్ ఉపాధ్యక్షులు గా ఎండి అజ్గర్..

తెలుగు జ్యోతి దినపత్రిక సెప్టెంబర్ 11 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన ఎండి మోసిన్ ముస్లిం మైనార్టీ యూత్ అధ్యక్షులుగా, ఎండి అజ్గర్ ముస్లిం మైనార్టీ యూత్ ఉపాధ్యక్షులుగా కొండాపూర్ మండలం నాయకులు కార్యకర్తలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

వీరి ఇరువురు కాంగ్రెస్ పార్టీ లో గ్రేసీల కార్యకర్తలుగా పనిచేస్తున్నారు. వీరిని కొండాపూర్ మండలం ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తల సమక్షంలో కొండాపూర్ మండలం ముస్లిం మైనార్టీ యూత్ అధ్యక్షులుగా ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షురాలు తూర్పు నిర్మల జగ్గారెడ్డి పాల్గొన్నారు. ముస్లిం మైనార్టీ కొండాపూర్ మండల అధ్యక్షులుగా ఎండి మోసిన్ ను, ఎండి అజ్గర్ ను ముస్లిం మైనార్టీ మండల ఉపాధ్యక్షులుగా ఎన్నిక చేసినట్టు ప్రకటించారు.

చిరునోముల అంగన్వాడీ సెంటర్లలో ఘనంగా "పోషణ్ మా" కార్యక్రమం...

మునగాకు చపాతీలు, ఆకుకూర పకోడీల ప్రదర్శన: గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహార అవగాహన...

బోనకల్ సెప్టెంబర్ 11 తెలుగు జ్యోతి ప్రతినిధి;

మండల పరిధిలో ఉన్న ?చిరునోముల 2 మరియు 4 అంగన్వాడీ కేంద్రాల్లో 'పోషణ్ మా' (అంగన్వాడీ పోషణ మాసోత్సవాలు) కార్యక్రమం శుక్రవారం నాడు అత్యంత ఉత్సాహభరితంగా, ఘనంగా జరిగింది.మహిళలు, పిల్లల ఆరోగ్య రక్షణే ధ్యేయంగా ఈ ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు.?ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ రమాదేవి ముఖ్య అతిథిగా హాజరై, సరైన పోషకాహారం తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. అంగన్వాడీ టీచర్లు ఎన్.ఉషా, డి.సునీతలతో కలిసి గ్రామ ప్రజలకు పౌష్టికాహార ప్రాముఖ్యతపై పలు సూచనలు చేశారు.ఆరోగ్యాన్ని పెంపొందించే వైవిధ్యమైన వంటకాలను ఈ సందర్భంగా ప్రదర్శించారు. అందులో ముఖ్యంగా మునగాకుతో చేసిన చపాతీలు, పోషకాలతో కూడిన ఆకుకూరల పకోడీలు మరియు బలమైన పోషక విలువలున్న బలామృతం లడ్డూలను ప్రత్యేకంగా తయారుచేసి ప్రదర్శనకు ఉంచారు.ప్రదర్శన అనంతరం అక్కడకు విచ్చేసిన గర్భిణులు, బాలింతలు మరియు ఇతర గ్రామీణ మహిళలందరికీ ఈ పోషకాహార పదార్థాలను, బలామృతం లడ్డూలను స్వయంగా పంపిణీ చేశారు.రక్తహీనతను నివారించడంలో ఆకుకూరలు, మునగాకు పాత్ర చాలా కీలకమని సూపర్వైజర్ రమాదేవి తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన ఆహారంలో పౌష్టికాహారాన్ని భాగం చేసుకోవాలని కోరారు.?ఈ పోషణ్ మా కార్యక్రమంలో స్థానిక గర్భిణులు,

బాలింతలు, చిన్నారుల తల్లులు మరియు గ్రామానికి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

నాగులవంచ జూనియర్ కళాశాలలో ఖమ్మం సబ్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ....

తాత్కాలికంగా అదనపు లెక్చరర్ నియమాకం, త్వరలోనే శాశ్వత పరిస్కారం చూపుతామని హామీ!....

చింతకాని సెప్టెంబర్ 11 తెలుగు జ్యోతి ప్రతినిధి;

నాగులవంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తలెత్తిన సమస్యపై ఖమ్మం సబ్ కలెక్టర్ శుక్రవారం నాడు తీవ్రస్థాయిలో స్పందించారు. కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన, సమస్య మూలాలను తెలుసుకునేందుకు సమగ్ర విచారణ చేపట్టారు.?సదరు ఇంగ్లీష్ అధ్యాపకుడి ప్రవర్తన మరియు పనితీరుపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో సబ్ కలెక్టర్ రంగంలోకి దిగారు.విచారణలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులతో ఒక్కొక్కరిగా విడివిడిగా, పర్సనల్ గా మాట్లాడి పూర్తి వివరాలు సేకరించారు.అనంతరం విద్యార్థులతో వ్యక్తిగతంగా ముఖాముఖిగా మాట్లాడి, వారు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు.విచారణ పూర్తయిన తర్వాత సబ్ కలెక్టర్ విలేకరులతో మాట్లాడుతూ.. విద్యార్థుల చదువుకు ఎలాంటి విఘాతం కలగకుండా తక్షణ చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.నాగులవంచ జూనియర్ కళాశాలను శుక్రవారం సర్ప్రైజ్ విజిట్ చేసిన ఖమ్మం సబ్ కలెక్టర్. ప్రిన్సిపాల్, అధ్యాపకులు మరియు విద్యార్థులతో విడివిడిగా ఒక్కొక్కరితో మాట్లాడి సమస్యపై ఆరా. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, ఇంగ్లీష్ పాఠాలు ఆగకుండా అదనపు ఇంగ్లీష్ అధ్యాపకుని తక్షణమే నియమించిన అధికారులు. విద్యార్థులకు ఎలాంటి విద్యా భంగం కలగకుండా చూస్తామని, ఈ సమస్యకు అతి త్వరలోనే శాశ్వత న్యాయం చేస్తామని సబ్ కలెక్టర్ హామీ.విద్యార్థుల విద్యాబోధనకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం మరియు యంత్రాంగం ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని, త్వరలోనే ఈ విషయమై పూర్తి స్థాయిలో సమస్యను పరిష్కరిస్తామని సబ్ కలెక్టర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

ఘనంగా శివసేన గ్రేటర్ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

హైదరాబాద్ : శివసేన పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు 'గణేష్ గౌడ్' జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, కార్మిక సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజేంద్రప్రసాద్, యాదగిరి, కృష్ణ, భరత్, హజార్, సంతోష్, రాము తదితరులు పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు అందజేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన ఎల్లప్పుడూ ముందుండాలని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల శ్రేణులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ ఓటర్లకు మరో అవకాశం.. 12, 13న ప్రత్యేక క్యాంపెయిన్

హియరింగ్‌కు హాజరుకాని వారు దస్తావేజులతో సంప్రదించాలి

శంకర్‌పల్లి, :- శంకర్‌పల్లి పురపాలక సంఘం పరిధిలో ఎస్ఐఆర్‌కు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ముసాయిదా ఓటర్ల జాబితాలో వ్యత్యాసాలు ఉన్న ఓటర్లకు నోటీసులు జారీ చేసి హియరింగ్ నిర్వహించారు. అనివార్య కారణాల వల్ల హియరింగ్‌కు హాజరు కాలేకపోయిన ఓటర్ల కోసం ఈనెల 12, 13 తేదీల్లో ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు పాల్గొనగా, కొంతమంది ఓటర్లు ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారు. మిగిలిన ఓటర్లు తప్పనిసరిగా మున్సిపల్ కార్యాలయం లేదా సంబంధిత పోలింగ్ బూత్‌ల వద్ద అవసరమైన దస్తావేజులతో సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. కొత్త ఓటు నమోదు కోసం ఫారం-6, ఓటరు వివరాల్లో సవరణల కోసం ఫారం-7, 8లను సమర్పించాలని కోరారు.

లడ్డూ వేలంలో 'సోను భాయ్' హవా.. వరుసగా 7 సార్లు దక్కించుకుని రికార్డు!

హైదరాబాద్, : గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో అత్యంత ఉత్కంఠభరితంగా సాగే లడ్డూ వేలంపాటల్లో హరిబౌలి డివిజన్‌కు చెందిన ప్రముఖ నేత 'సోను భాయ్' (రాకేశ్ గైక్వాడ్) తన ప్రత్యేకతను చాటుకుంటున్నారు. వరుస విజయాలతో గణనాథుడి ప్రసాదాన్ని దక్కించుకుంటూ ఆయన సరికొత్త రికార్డు సృష్టించారు. గజేంద్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విడుదల చేసిన వివరాల ప్రకారం.. సోను భాయ్ 2019 నుంచి 2024 వరకు వరుసగా లడ్డూ వేలంలో విజేతగా నిలిచారు. తాజాగా మరోసారి లడ్డూను కైవసం చేసుకుని, డబుల్ హ్యాట్రిక్‌తో కలిపి మొత్తం 7 సార్లు విజేతగా నిలిచారు. ఇప్పటివరకు ఆయన మొత్తం రూ.1,72,000 వెచ్చించి స్వామివారి లడ్డూ ప్రసాదాలను దక్కించుకోవడం విశేషం.భక్తిభావం, సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుండే సోను భాయ్ గణేశ్ ఉత్సవాల్లోనూ చురుగ్గా పాల్గొంటూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరుసగా లడ్డూ వేలాల్లో విజయం సాధించడం ఆ గణనాథుడి కృప, ప్రజల ఆశీస్సుల వల్లే సాధ్యమైందన్నారు. ఇదే ఉత్సాహంతో ప్రజాసేవలో కొనసాగుతూ, రాబోయే గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో హరిబౌలి డివిజన్‌లో గులాబీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు, స్థానిక యువకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేసిన భారత్ సేవా సహకార ఫోరం

చౌటుప్పల్ : చౌటుప్పల్ పురపాలక కేంద్రంలో ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ భారత్ సేవా సహకార ఫోరం ఆధ్వర్యంలో బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ తెలంగాణ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్ సౌజన్యంతో చౌటుప్పల పురపాలక కేంద్రంలో ట్రస్ట్ సభ్యులు మురళి ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీ వెన్ రెడ్డి రాజు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగినది పర్యావరణ పరిరక్షించడం ప్రతి ఒక్క పౌరుని బాధ్యత అని మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అనే లక్ష్యంతో భారత సేవా సహకార ఫోరం ఈ యొక్క కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు ఈ కార్యక్రమం లో ట్రినిటీ విద్యాలయ డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ శ్రీమతి డాక్టర్ ఉజ్జిని మంజుల గారు మున్సిపల్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శ్రీ నరసింహ గౌడ్ శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ కమిటీ ధర్మకర్తలు ఆవుల యేసు యాదవ్ వరకాల రవి గౌడ్ బొబ్బిళ్ళ సామ్రాట్ తదితరులు పాల్గొన్నారు

కులగణన తప్పనిసరి

-మొదటిపేజీ తరువాయి

తెలుసుకోవాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. వారి జనాభాతోపాటు విద్య, ఉద్యోగాలు, ఆర్థిక పరిస్థితి, రాజకీయ ప్రాతినిధ్యం వంటి అంశాలపై కచ్చితమైన సమాచారం ఉంటేనే ప్రభుత్వాలు సరైన విధానాలను రూపొందించగలవని తెలిపారు. డేటా లేకుండా బీసీలకు ఎంత వాటా కల్పించాలో ఎలా నిర్ణయిస్తారని ప్రశ్నించారు.

మండల్ కమిషన్ నుంచి రిజర్వేషన్ల వరకు..

బీసీల హక్కుల కోసం దేశంలో జరిగిన పరిణామాలను మంత్రి ప్రస్తావించారు. 1953లో అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ప్రభుత్వం కాకా కాలేల్కర్ కమిషన్‌ను ఏర్పాటు చేసిందని తెలిపారు. అనంతరం 1979లో బి.పి. మండల్ కమిషన్ ఏర్పడి దేశవ్యాప్తంగా బీసీల సామాజిక, విద్యాపరమైన వెనుకబాటుతనాన్ని అధ్యయనం చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో ఇతర వెనుకబడిన తరగతులకు (ఓబీసీ) 27 శాతం రిజర్వేషన్లు కల్పించాలని మండల్ కమిషన్ సిఫారసు చేసిందని, 1990లో ఆ సిఫారసుల అమలుకు కేంద్ర ప్రభుత్వం ముందడుగు వేసిందని గుర్తుచేశారు. 1992లో ఇంద్రా సాహ్నీ కేసులో సుప్రీంకోర్టు ఓబీసీ రిజర్వేషన్లకు సంబంధించి కీలక మార్గదర్శకాలు ఇచ్చిందని మంత్రి తెలిపారు. 1993లో జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ (ఎన్‌సీబీసీ) ఏర్పడిందని, 2018లో 102వ రాజ్యాంగ సవరణ ద్వారా దానికి రాజ్యాంగ హోదా లభించిందన్నారు. ఓబీసీ రిజర్వేషన్ల ప్రయోజనాలు అన్ని వర్గాలకు సమానంగా అందుతున్నాయా అనే అంశాన్ని పరిశీలించేందుకు జస్టిస్ రోహిణి కమిషన్‌ను కూడా కేంద్రం ఏర్పాటు చేసిందని తెలిపారు.

తెలంగాణ కుల సర్వే చారిత్రక నిర్ణయం

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుల సర్వే సామాజిక న్యాయానికి పునాది వేసిందని మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏ వర్గానికి ఎంత జనాభా ఉంది? వారి సామాజిక, విద్యా, ఆర్థిక పరిస్థితులు ఎలా ఉన్నాయి? ప్రభుత్వ ఉద్యోగాల్లో వారి ప్రాతినిధ్యం ఎంత? రాజకీయంగా వారి వాటా ఎంత? వంటి అంశాలపై స్పష్టత రావడానికి ఈ సర్వే ఉపయోగపడుతుందని చెప్పారు.

ఇది కేవలం జనాభా లెక్కలు సేకరించే కార్యక్రమం కాదని.. సామాజిక న్యాయానికి బలమైన పునాది అని మంత్రి పేర్కొన్నారు. బీసీల హక్కులను సాధించేందుకు అవసరమైన గణాంక ఆధారాలను ఈ సర్వే అందిస్తుందని తెలిపారు.

'జిత్నీ ఆబాదీ.. ఉత్నా హక్'

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కలలుగన్న సామాజిక సమానత్వం దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన 'జిత్నీ ఆబాదీ.. ఉత్నా హక్' నినాదం సామాజిక న్యాయానికి దిశానిర్దేశం చేస్తోందన్నారు. జనాభాలో ఏ వర్గానికి ఎంత వాటా ఉంటే.. అవకాశాలు, అధికారంలోనూ అంతే వాటా ఉండాలనే స్ఫూర్తితో తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం సుదీర్ఘకాలంగా అధికారంలో ఉన్నప్పటికీ బీసీల జనాభా లెక్కలు తేల్చేందుకు ఎందుకు వెనుకడుగు వేస్తోందని మంత్రి ప్రశ్నించారు. బీసీలు ఎంతమంది ఉన్నారో తెలియకుండా వారికి ఎంత వాటా ఇవ్వాలో ఎలా నిర్ణయిస్తారని అన్నారు. బీసీలకు సామాజిక న్యాయం అందించాలంటే వారి జనాభా, సామాజిక, విద్యా, ఆర్థిక పరిస్థితులపై కచ్చితమైన గణాంకాలు ఉండాల్సిందేనని స్పష్టం చేశారు.

కేంద్రంలో ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖ ఎందుకు లేదు?

బీసీల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఎందుకు ఏర్పాటు చేయలేదని మంత్రి ప్రశ్నించారు. బీసీల సమస్యలు, వారి అభివృద్ధికి సంబంధించిన అంశాలను ప్రత్యేకంగా పర్యవేక్షించే వ్యవస్థ అవసరమని పేర్కొన్నారు. బీసీల జనాభా లెక్కలు తేల్చడంతోపాటు వారి హక్కులకు అనుగుణంగా సామాజిక న్యాయం అందించేందుకు కేంద్రం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే జనగణనలో బీసీల కులగణనను స్పష్టంగా చేర్చాలని మంత్రి వాకిటి శ్రీహరి కోరారు. బీసీలను లెక్కించడం ద్వారా వారి జనాభాకు అనుగుణంగా హక్కులు, అవకాశాలు కల్పించేందుకు మార్గం సుగమం అవుతుందని తెలిపారు. 'కులగణన చేపట్టండి.. సామాజిక న్యాయాన్ని బలోపేతం చేయండి' అని కేంద్ర ప్రభుత్వానికి పిలుపునిచ్చారు.

'ఎనిమీ ప్రాపర్టీ'స్ భూముల్లో ఆక్రమణలు

నాలుగెకరాల్లో తాత్కాలిక నిర్మాణాలు

హైదరాబాద్‌లోని శంషాబాద్ మండలం కొత్వాల్‌గూడలో ఎనిమీ ప్రాపర్టీస్ భూములను కొందరు అక్రమార్కులు కొద్ది రోజులుగా మెల్లిమెల్లిగా ఆక్రమించుకుంటున్నారు. సమీపంలోనే ఓఆర్ఆర్, ఎకో పార్కు, బుద్వేల్ లేఅవుట్, రేడియల్ రోడ్డు-2 జంక్షన్ రావడంతో ఈ భూములకు భారీగా డిమాండ్ పెరిగింది. ఖాళీగా ఉన్న భూములను కబ్జా చేద్దామని సుమారు నాలుగెకరాల్లో ఏకంగా తాత్కాలిక నిర్మాణాలు చేపట్టారు. ఫంక్షన్ హాళ్లు, షెడ్లు నిర్మించేందుకు వీలుగా చకచకా పిల్లర్లను వేస్తున్నారు. కళ్లెదురుగా కనిపిస్తున్నా రెవెన్యూ, జీహెచ్ఎంసీ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

సుమారు 1300 ఎకరాలు

కొత్వాల్‌గూడలో ఎనిమీ ప్రాపర్టీస్ భూములు సుమారు 1300 ఎకరాల వరకు ఉన్నాయని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. ఇందులో పదుల ఎకరాల్లో దశాబ్దాల క్రితం నుంచి కొందరు రైతులు సాగు చేసుకుని జీవనం కొనసాగిస్తున్నారని చెబుతున్నారు. ఎనిమీస్ ప్రాపర్టీస్‌ను పరిరక్షించాలంటూ కేంద్ర హోంశాఖ ఆదేశించడంతో ఎనిమిదేళ్ల క్రితం అప్పటి ప్రభుత్వం రైతులకు పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ, వాటికి రిజిస్ట్రేషన్ల ప్రక్రియను నిషేధించింది.

సర్వేలు, ఆక్రమణల గుర్తింపుతోనే సరి

హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లోని ఎనిమీ ప్రాపర్టీస్‌పై రెవెన్యూ అధికారులు ఇటీవలే క్షేత్ర సర్వే చేశారు. రంగారెడ్డి జిల్లాలోని కొత్వాల్‌గూడ, మియాపూర్ పరిధుల్లో వందల ఎకరాలున్నాయని, వీటిలో కొన్ని ఎకరాలను రైతులు ఆక్రమించుకోగా వాటి వివరాలను భూ రికార్డుల్లో రెవెన్యూ అధికారులు నమోదు చేశారు. ఎవరైనా ఆక్రమించుకొని ఉంటే ఆక్రమణలు తొలగించేందుకు ఎలాంటి చర్యలు చేపట్టాలన్న అంశాలపై అధికారులు రిపోర్టు తయారు చేశారు. కొత్వాల్‌గూడలోని ఎనిమీ ప్రాపర్టీస్ భూముల్లో

ఆక్రమణలు కూడా ఈ నివేదికల్లో ఉన్నా, వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మరోవైపు జీహెచ్ఎంసీ అనుమతులు లేకుండా ఈ భూముల్లో పెద్ద ఎత్తున నిర్మాణాలు కొనసాగుతున్నా అధికారులు ఇటువైపు కూడా రావడం లేదు. దీంతో ఆక్రమణలు ఇంకా అలాగే కొనసాగుతున్నాయి.

ఆ జాబితాలో 13 వేల ఎకరాలు

1962లో భారత్‌పై చైనా దండయాత్ర, 1965-71 వరకు జరిగిన ఇండో-పాక్ యుద్ధం తర్వాత వివిధ రాష్ట్రాల్లో ఉంటున్న భారతీయుల్లో వందల మంది దేశాన్ని వదిలేసి వెళ్లిపోయారు. అనంతరం పాకిస్థాన్, చైనా దేశాల్లో స్థిరపడి ఆయా దేశాల పౌరసత్వం తీసుకున్నారు. ఆ సందర్భంలో ఇక్కడున్న వారి ఆస్తులను 'ఎనిమీ ప్రాపర్టీస్' అంటారు. వీటి సంరక్షణ బాధ్యతలను కస్టోడియన్ ప్రాపర్టీ ఆఫ్ ఇండియా (సెపీ)కి ప్రభుత్వం అప్పగించింది. దేశవ్యాప్తంగా 21 రాష్ట్రాల్లో, 2 కేంద్రపాలిత ప్రాంతాల్లో దాదాపు 13 వేల ఎకరాల భూములున్నట్లు కేంద్ర ప్రభుత్వం వద్ద రికార్డులున్నాయి. ప్రస్తుతం ఈ ఆస్తుల్లో 60 శాతం వరకూ ఆక్రమణలకు గురి అవుతున్నాయి. మరికొన్నింటిపై కోర్టుల్లో వివాదాలు కొనసాగుతున్నాయి.ఖ

అమెరికా నుంచి బంగారం తరలిస్తున్న నెదర్లాండ్స్

హైదరాబాద్ : రష్యా, ఉక్రెయిన్ వార్ కారణంగా యూరప్, అమెరికా, ఇరాన్ యుద్ధం కారణంగా పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ యుద్ధాల ప్రభావం ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతోంది. అనిశ్చితి పెరుగుతున్న సమయంలో అమెరికాపై విశ్వాసం కూడా సన్నగిల్లుతోంది. నెదర్లాండ్స్ కేంద్ర బ్యాంకు (డీఎన్‌బీ) కీలక నిర్ణయం తీసుకుంది. అమెరికాలోని గణనీయమైన పరిమాణంలో బంగార నిల్వలను సురక్షిత ప్రదేశానికి మార్చింది. అమెరికా, కెనడా నుంచి సుమారు 86 టన్నుల బంగారాన్ని తీసుకొచ్చి లండన్‌లోని బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ వాల్ట్‌లో ఉంచింది. సంక్షోభ సమయంలో తక్షణ లావాదేవీలకు అనుకూలంగా ఉండేలా చేసిన వ్యూహంగా భావిస్తున్నారు.ఈ ఏడాది మార్చి నుంచి ఆగస్టు మధ్య కాలంలో తరలింపు ఆపరేషన్ జరిగింది. మొదటి దశలో సుమారు 27 టన్నులను అమెరికా, కెనడా బ్యాంకుల నుంచి నేరుగా తీసుకొచ్చి నెదర్లాండ్స్ మింటుగా లండన్‌కు చేర్చారు. మిగిలిన భాగాన్ని న్యూయార్క్‌లో విక్రయించి, లండన్‌లో తిరిగి కొనుగోలు చేసే పద్ధతిని అవలంబించారు. రవాణా సమయంలో ఎదురయ్యే ప్రమాదాలు, భద్రతా సవాళ్లను దృష్టిలో ఉంచుకుని వివిధ దశల్లో, వేర్వేరు రూపాల్లో ఈ ప్రక్రియను పూర్తి చేశామని డచ్ కేంద్ర బ్యాంకు స్పష్టం చేసింది. ఇలా చేయడం వల్ల ఏకమొత్తంలో తరలించే రిస్క్ తగ్గిందని తెలిపింది.ప్రస్తుత భౌగోళిక రాజకీయ పరిస్థితులే బంగారం తరలింపునకు ప్రధాన కారణం.. అమెరికా, కెనడా మధ్య పరస్పర సుంకాలు విధించుకుంటున్న వాణిజ్య ఉద్రిక్తతలు, ఇరాన్‌తో సంబంధించిన ఉద్రిక్తతలు, పశ్చిమాసియా అశాంతి వంటివి

ప్రపంచ వాణిజ్యం, ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతున్నాయి. ఇటువంటి అనిశ్చిత వాతావరణంలో బంగారం వంటి ఆస్తిని సులభంగా యాక్సెస్ చేసుకునే, వ్యాపారం చేసే ప్రదేశంలో ఉంచాలనే ఆలోచనతోనే ఈ చర్య తీసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు.లండన్ ప్రపంచంలోనే అతిపెద్ద బంగార మార్కెట్‌గా నిలుస్తోంది. అక్కడ కొనుగోలు, విక్రయం, తాకట్టు వంటి లావాదేవీలు చాలా సులభం, వేగవంతం. బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ వాల్ట్‌లు అత్యంత ఉన్నత స్థాయి భద్రతా వ్యవస్థతో కూడి ఉన్నాయి. బాంబు దాడులను కూడా తట్టుకునేలా నిర్మించబడ్డాయి, అనధికార ప్రవేశం దాదాపు అసాధ్యం. ప్రపంచంలోని మొత్తం బంగార నిల్వల్లో సుమారు ఐదో వంతు ఇక్కడ ఉంది. వీటిలో 90 శాతానికి పైగా వివిధ దేశాల కేంద్ర బ్యాంకులు, పెద్ద సంస్థలకు చెందినవి. కేవలం చిన్న భాగమే స్థానికం. అంతేకాకుండా, వాల్ట్ లోపలే ఒక దేశం నిల్వ నుంచి మరొక దేశం నిల్వకు మార్చడం ద్వారా తరలింపు పూర్తవుతుంది. భౌతిక రవాణా అవసరం లేకుండానే దేశాల మధ్య బదిలీ సాధ్యమవుతుంది. ఇది సంక్షోభ కాలంలో కీలక ప్రయోజనం.అనేక దేశాలు తమ బంగార నిల్వలను ఎక్కువ భద్రతా, లిక్విడిటీ ఉన్న ప్రాంతాలకు మార్చుకుంటున్న ధోరణిని కనిపిస్తోంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భౌగోళిక రాజకీయ రిస్కులు పెరిగే కొద్దీ, బంగారం వంటి సంప్రదాయ ఆస్తులపై ఆధారపడటం పెరుగుతుంది. అయితే, ఇటువంటి తరలింపులు ఖర్చు, సమయం, సమన్వయం అవసరమైన క్లిష్టమైన ప్రక్రియలు. భవిష్యత్తులో మరిన్ని కేంద్ర బ్యాంకులు ఇలాంటి జాగ్రత్త చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

విద్యతోనే సామాజిక మార్పు సాధ్యం

-మొదటిపేజీ తరువాయి

2025-26లో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.23,729 కోట్లు, 2026-27లో రూ.27,663 కోట్లు కేటాయించిందని రేవంత్ రెడ్డి తెలిపారు. పేదలకు మేలు జరగాలనే కీలకమైన విద్యాశాఖను తన వద్ద ఉంచుకున్నానని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యాసంస్థలు 28,163 ఉన్నాయని, 28.77 లక్షల మంది విద్యార్థులు వాటిలో చదువుతున్నారని రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ మూడేళ్లలో విద్యాశాఖపై రూ.7,554 కోట్లు అదనంగా ఖర్చు పెట్టామని రేవంత్ రెడ్డి వివరించారు. విద్యా హక్కు చట్టం ప్రకారం 30 మంది విద్యార్థులకు ఒక టీచర్ ఉండాలని కానీ, తెలంగాణలో మాత్రం 17 మంది విద్యార్థులకు ఒక టీచర్ ఉన్నారని రేవంత్ రెడ్డి తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 11 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చామని గుర్తుచేశారు. 55 రోజుల్లో 10,600 మందికి ఉపాధ్యాయ నియామక పత్రాలు అందజేశామన్నారు. ఏ చిన్న ఆరోపణ కూడా లేకుండా డీఎస్సీ నియామక ప్రక్రియ పూర్తి చేశామని రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. 10ఏళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ 7,857 మంది టీచర్లను నియమించిందని రేవంత్ రెడ్డి చెప్పారు. వచ్చే ఏడాది రాష్ట్రానికి హార్వర్డ్ వర్సిటీ రాబోతోందన్నారు. లండన్ వర్సిటీ, నార్త్ ఈస్టర్న్, వర్జీనియా వర్సిటీలూ రాబోతున్నాయని రేవంత్ రెడ్డి వెల్లడించారు.

పాలిటెక్నిక్‌ల ప్రైవేటీకరణ ప్రశ్నే లేదు

పాలిటెక్నిక్‌ల ప్రైవేటీకరణ ప్రశ్నే ఉండదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆ ప్రచారం వందశాతం పచ్చి అబద్ధమన్నారు. ఏటీసీలు ప్రైవేటీకరణ అయ్యాయా? అని ప్రశ్నించారు. పాలిటెక్నిక్‌ల అభివృద్ధికి ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే అపోహలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. పాలిటెక్నిక్‌లు ఇప్పటి వరకు ఎలా ఉన్నాయో అలాగే ఉంటాయని స్పష్టం చేశారు. 'పాలిటెక్నిక్ మూడేళ్ల డిప్లొమా కోర్స జీవో 97లో కావాలంటే సవరణ చేస్తామని తెలిపారు. ఇంజినీరింగ్ రెండో సంవత్సరంలో లేటరల్ ఎంట్రీ ఉంటుందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అకడమిక్ హోదా, మూడేళ్ల డిప్లొమా కోర్సు యథాతథంగా కొనసాగుతాయన్నారు. స్కిల్ వర్సిటీకి ఏఐసీటీఈ ఆమోదం తీసుకొస్తున్నామని ఆయన అసెంబ్లీలో వెల్లడించారు. సర్వీసు నిబంధనలు మార్చలేమని, మార్చినా కోర్టులు ఊరుకోవన్నారు. ఏటీసీల భూములు తీసుకోలేదు 282 ఎకరాలు అదనంగా ఇచ్చామన్నారు. విద్యార్థులకు అవకాశాలు ఇవ్వడం కోసమే స్కిల్ వర్సిటీలు తెచ్చినట్లు రేవంత్ రెడ్డి తెలిపారు.

విద్యార్థులపై పెట్టే ఖర్చును పెట్టుబడిగా భావిస్తున్నాం

విద్యార్థులపై పెట్టే ఖర్చును పెట్టుబడిగా భావిస్తున్నామని సీఎం రేవంత్? రెడ్డి తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఒక్కో విద్యార్థిపై ఏడాదికి సగటున రూ.1.08 లక్షలు ఖర్చు చేస్తున్నామని వివరించారు. పట్టాలు తప్పిన విద్యావ్యవస్థను పట్టాలెక్కించే ప్రయత్నం చేస్తున్నామన్న ఆయన, రెండేళ్లలో ఎంతో కొంత మెరుగుపడిందన్నారు. 'సాధ్యమైతే సహకరించండి లేకుంటే వదిలేయండి చులకన చేయవద్దు' అని ప్రతిపక్షాలకు సీఎం హితవు పలికారు. ప్రీప్రైమరీ లేకపోవడం వల్లే ప్రభుత్వ స్కూళ్లు దెబ్బతింటున్నాయన్నారు. ప్రీప్రైమరీ విద్య కోసం పిల్లలను ప్రైవేట్ స్కూళ్లకు పంపిస్తున్నారన్నారు. కొన్ని అపోహల వల్ల పేదలు కూడా ప్రైవేట్ స్కూళ్లకు పంపిస్తున్నారని వివరించారు. ఇంగ్లీష్ విద్య కోసం ప్రైవేట్ స్కూళ్లకు పంపిస్తున్నారని తెలిసిందని రేవంత్ రెడ్డి అన్నారు. అందుకే తొలిసారిగా ప్రభుత్వ స్కూళ్లలో ప్రీప్రైమరీ విద్యను ప్రవేశపెట్టామని చెప్పారు. ఈ ఏడాది 4,100 స్కూళ్లలో 64వేల మంది పిల్లలకు ప్రీప్రైమరీ విద్య అందిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులతో పాటు సిబ్బందికీ మధ్యాహ్న భోజనం, బ్రేక్‌ఫాస్ట్ ఇస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు పౌష్టికాహారం కోసం రూ. 927కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు

గ్రీన్ ఎనర్జీని బలోపేతం చేయడమే లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

ఆయన మండలిలో వివరించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే వీజీఎఫ్ ద్వారా మూడుసార్లు టెండర్లు పిలిచినా, బ్యాటరీ స్టోరేజ్ ఖర్చులు ఎక్కువగా ఉండటం వల్ల కాంట్రాక్టర్లు ముందుకు రాలేదని పేర్కొన్నారు. భవిష్యత్తులో సాంకేతికత పెరిగి బ్యాటరీ ధరలు తగ్గితే ఈ ప్రాజెక్టులు వేగవంతమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు తగినట్లుగా పర్యావరణహితమైన హరిత ఇంధన రంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. శాసనమండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం ఇస్తూ తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ-2025 విశేషాలను వివరించారు.

గత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 2014 నాటికి రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ కేవలం 15,497 మెగావాట్లుగా మాత్రమే ఉండేదని, అయితే సెప్టెంబర్ 9 నాటికి అది 19,543 మెగావాట్లకు చేరిందని భట్టి విక్రమార్క వెల్లడించారు. వివిధ కారణాల రీత్యా ఈ ఏడాది డిమాండ్ 20,000 నుంచి 21,000 మెగావాట్లకు పెరిగే అవకాశం ఉందని, ఈ భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకునే సాంప్రదాయ, సాంప్రదాయేతర ఇంధన వనరులను సమన్వయం చేస్తూ ఈ నూతన పాలసీని తెచ్చినట్లు తెలిపారు.

"రైతుల మోటార్లకు ఎట్టి పరిస్థితుల్లో మీటర్లు పెట్టబోము. విద్యుత్ వ్యవస్థలో లోపాల సవరణకు రూ.వేల కోట్లు ఖర్చవుతుంది. లోపాలు సరిచేసుకోకుండా విద్యుత్ ట్రాన్స్‌మిషన్ చేయలేము. ఆర్‌డీఎస్ఎస్ స్కీమ్ కింద 60 శాతం గ్రాంటు ఇస్తారు. రాష్ట్రం మిగతా 40 శాతం భరిస్తే ఎంత డిమాండ్ ఉన్నా ఇబ్బంది ఉండదు. రాష్ట్రంలో 19 వేల మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఉంది. భారీ విద్యుత్ డిమాండ్ ఉన్నా ప్రస్తుత వ్యవస్థ ద్వారానే ట్రాన్స్‌మిషన్ చేస్తున్నారు. గ్రిడ్ కుప్పకూలకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నాం"- భట్టి విక్రమార్క, ఉపముఖ్యమంత్రి

రైతులకు 2,000 మెగావాట్ల సోలార్ విద్యుత్

పీఎం-కుసుమ్ పథకం కింద రైతులకు 2,000 మెగావాట్ల సోలార్ విద్యుత్ అందించాలని నిర్ణయించినట్లు భట్టి వెల్లడించారు. ఒక్కొక్కరు 2 మెగావాట్ల చొప్పున సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకునేలా రైతులను ప్రోత్సహిస్తున్నామన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలోని మన్ననూరు ప్రాంతంలో పైలట్ ప్రాజెక్ట్‌గా పూర్తి సోలరైజేషన్ పూర్తి చేసి ప్రారంభించినట్లు తెలిపారు. కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్రాజెక్టులను ప్రభుత్వం పూర్తిస్థాయిలో ప్రోత్సహిస్తోందని, ఇటీవల కరీంనగర్‌లో ఒక ప్లాంట్‌కు శంకుస్థాపన చేసినట్లు గుర్తుచేశారు. మణుగూరు వద్ద సింగరేణి చేపట్టిన మిథేన్ గ్యాస్ ప్రాజెక్ట్ ఖర్చు ఎక్కువగా ఉండటంతో గిట్టుబాటు కాలేదని, అయితే కోల్ గ్యాసిఫికేషన్‌పై అధ్యయనం జరుపుతున్నామని తెలిపారు.

పురపాలక పాలనలో ట్రాన్స్‌జెండర్లు..

-మొదటిపేజీ తరువాయి

రీజియన్ (క్యూర్) వెలుపల ఉన్న తొమ్మిది మున్సిపల్ కార్పొరేషన్లలో ఒక్కో ట్రాన్స్‌జెండర్‌ను నామినేటెడ్ సభ్యునిగా కో-ఆప్ట్ చేసుకునే అవకాశం కలుగుతుంది.

ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, సామాజిక వివక్ష, వెలికి గురవుతున్న ట్రాన్స్‌జెండర్లను ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడంతో పాటు, ప్రజా జీవితంలో వారి భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగానే ఈ సంస్కరణలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ బిల్లుకు బీజేపీ, సీపీఐ సహా ఇతర పక్షాల సభ్యులు మద్దతు ప్రకటించగా, అనంతరం సభ దీనిని ఏకగ్రీవంగా ఆమోదించింది.

జీ-లియో స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో అంతర్ పాఠశాల క్రీడా పోటీలు

తెలుగుజ్యోతి, హైదరాబాద్ :

జీ-లియో స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో అంతర్ పాఠశాల క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించారు. నగరంలోని ప్రతిష్ఠాత్మక జింఖానా మైదానంలో జరిగిన ఈ పోటీల్లో పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పి. మాణిక్ రావు హాజరయ్యారు. అర్జున అవార్డు గ్రహీత అనూప్ కుమార్ యమ కూడా కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. కార్యక్రమానికి ఆహ్వానం అందించిన దేవ దుర్గ గిరి, శారీరక విద్య ఉపాధ్యాయులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రశాంత్, ప్రియాంక, ప్రదీప్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ఇటువంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయని నిర్వాహకులు పేర్కొన్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ, కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

మార్చి నాటికి బ్యారియర్లు లేని టోల్‌బూత్‌లు

ముంబయి: ఫాస్టాగ్ కారణంగా టోల్‌ప్లాజాల వద్ద వేచి చూసే సమయం గణనీయంగా తగ్గిందని, వచ్చే ఏడాది నుంచి అసలు ఆగే అవసరమే ఉండదంటున్నారు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ 2027 మార్చి కల్లా బ్యారియర్లు లేని టోల్‌బూత్‌లు అందుబాటులోకి రానున్నాయని వెల్లడించారు. ఈ మేరకు ముబయిలో నిర్వహించిన గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ 2026లో ఆయన మాట్లాడారు. దీనివల్ల ప్రభుత్వ ఆదాయం కూడా పెరుగుతుందన్నారు. టోల్‌బూత్‌ల వద్ద ఒకప్పుడు సగటున 12 నిమిషాలు వేచి ఉండాల్సి వచ్చేదని గడ్కరీ అన్నారు. కొన్ని సందర్భాల్లో 30 నిమిషాలు కూడా పట్టేదన్నారు. ఫాస్టాగ్ కారణంగా ఈ సమయం 80-90 శాతం తగ్గిందని తెలిపారు. బ్యారియర్లు లేని టోల్‌బూత్‌ల వల్ల ఆ సమయం ఇంకా తగ్గుముఖం పడుతుందని మంత్రి వివరించారు. దీనివల్ల సమయం ఆదా కావడంతో పాటు ఏటా రూ.10వేల కోట్లు ఆదాయం అదనంగా ప్రభుత్వానికి సమకూరుతుందన్నారు. వార్షికంగా సుమారు రూ.5,250 కోట్ల మేర ఇంధనం కూడా ఆదా అవుతుందని చెప్పారు. బ్యారియర్లు లేని టోల్‌బూత్‌లకు సంబంధించి పైలట్ ప్రాజెక్ట్ కొనసాగుతోందని గడ్కరీ తెలిపారు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి 70 శాతం టోల్‌బూత్‌ల వద్ద అడ్డంకులు తొలగనున్నాయని తెలిపారు. వచ్చే ఏడాది మార్చికల్లా నూరు శాతం పూర్తవుతుందన్నారు. ప్రతిపాదిత విధానంలో మానవ ప్రమేయం లేకుండానే టోల్ వసూలు సాధ్యం కానుందని చెప్పారు. ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ (ూచీూ=) సాంకేతికతను ఖీూఝుస్త్ర ఆధారిత ఎలక్ట్రానిక్ టోల్ కలెక్షన్‌తో అనుసంధానించడం ద్వారా టోల్ చెల్లించడానికి వాహనం ఆగకుండానే ఫీజు వసూలు పూర్తవుతుందని వివరించారు.

కనిష్ఠాల నుంచి 620 పాయింట్లు కోలుకున్నా నష్టాలు తప్పలే

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాలతో ముగిశాయి. ఉదయం భారీ నష్టాల్లో ప్రారంభమైన సూచీలు.. కనిష్ఠాల వద్ద కొనుగోళ్ల మద్దతుతో కోలుకున్నాయి. ముఖ్యంగా ఐటీ, ఎఫ్ఎంసీజీ, బ్యాంక్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో భారీగా రికవరీ అయ్యాయి. సెన్సెక్స్ దాదాపు 620 పాయింట్లు మేర కోలుకుంది. మళ్లీ ఆఖర్లో స్వల్ప నష్టాల్లోకి జారుకున్నాయి. ఆసియా మార్కెట్‌లు దాదాపు నష్టాల్లోనే ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్‌ల నుంచి ప్రతికూల సంకేతాలతో సెన్సెక్స్ ఉదయం 74,309.16 (క్రితం ముగింపు 74,902.59) వద్ద భారీ నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 74,160.16 వద్ద కనిష్ఠాన్ని తాకింది. కనిష్ఠాల వద్ద కొనుగోళ్ల మద్దతుతో మధ్యాహ్నం తర్వాత సూచీ నష్టాలను భర్తీ చేసింది. చివరికి 120.83 పాయింట్ల నష్టంతో 74,781.76 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 79.70 పాయింట్ల నష్టంతో 23,398 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 95.57గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా స్టీల్, రిలయన్స్,

సన్‌ఫార్మా, బజాజ్ ఫైనాన్స్, ఎన్టీపీసీ షేర్లు నష్టపోయాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఎటర్నల్, ఇన్ఫోసిస్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 103 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 4347 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

యాపిల్ రేట్ల దెబ్బకు.. ఐఫోన్ల విక్రయాలు తగ్గొచ్చు..!

యాపిల్ తన కొత్త మోడల్ 'ఐఫోన్ 18'ను విడుదల చేసిన వెంటనే భారత్‌లో పాత ఐఫోన్ల ధరలు భారీగా పెంచేసింది. మరోవైపు, కొత్తగా విడుదల చేసిన ఫోల్డబుల్ ఫోన్‌తో పాటు ఐఫోన్ 18 శ్రేణి ధరలు కూడా విపరీతంగా ఉన్నాయి. దీనిపై ఇప్పటికే నెట్టింట సెటైర్లు పేలుతున్నాయి. అయితే, ఈ ధరల ప్రభావం దేశీయంగా ఐఫోన్ విక్రయాలపై ప్రతికూల ప్రభావం చూపొచ్చని మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. 2026 క్యాలెండర్ సంవత్సరంలో భారత్‌లో ఐఫోన్ విక్రయాలు (xజూష్ట్రశీఅవ ఝిశ్రీవం) కాస్త తగ్గే అవకాశం ఉందని మార్కెట్ రీసెర్చర్స్ ఐడీసీ ఇండియా, కౌంటర్‌పాయింట్ అంచనా వేశాయి. దేశీయంగా ఈ విక్రయాల్లో తొలిసారి క్షీణత నమోదవ్వొచ్చని పేర్కొన్నాయి. అయితే, అమ్మకాల విలువ పరంగా చూస్తే మాత్రం.. 6-7శాతం వృద్ధి ఉండొచ్చని అంచనా వేశాయి. మరోవైపు, ఐఫోన్ల ధరల పెంపు వల్ల గ్రే మార్కెట్ విక్రయాలు, వ్యక్తిగత దిగుమతులు పెరిగే అవకాశం ఉందని ఆల్ ఇండియా మొబైల్ రిటైలర్స్ అసోసియేషన్ ఆందోళన వ్యక్తం చేసింది. దీనివల్ల రిటైల్ మార్కెట్ దెబ్బతిని, వ్యాపారులు నష్టపోయే ప్రమాదం ఉందని పేర్కొంది. యాపిల్ కొత్తగా విడుదల చేసిన ఐఫోన్ 18 శ్రేణి ధర రూ.1,64,900 నుంచి మొదలైన సంగతి తెలిసిందే. మడతపెట్టే ఐఫోన్ డ్యూయో ప్రారంభ ధర రూ.2,99,900గా ఉంది. ఇక, ఐఫోన్ 17, ఐఫోన్ ఎయిర్, ఐఫోన్ 16 ధరలను కూడా యాపిల్ భారీగా పెంచేసింది. ఇతర దేశాల మార్కెట్లతో పోలిస్తే భారత్‌లో వీటి ధరలు దాదాపు 10-15శాతం అధికంగా ఉండటం గమనార్హం.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223